4552

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౩౪ { పార్థివ శ్రావణ-ఫాల్గునములు } సంచిక ౩-౬



కాకినాడ:

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోస్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-0-0.

1945-46

విషయసూచిక.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౩౮ { పార్థివ శ్రావణ-ఫాల్గునములు } సంచిక ౩-౬

శ్రీనాథుఁడు—బంగారు మొలక.

కుందూరి ఈశ్వరదత్తు, బి. ఏ.

శ్రీనాథుఁడు హరవిలాస పీఠికలో నవచి తిప్పయ్య సోదరుని ద్వీపాంతర వాణిజ్య వర్ణనా సందర్భమున, జలనోంగినుండి యీతఁడు బంగారు మొలకను దెచ్చినట్లు వర్ణించెను.

సీ. పంజారఁ గప్పురపాదపంబులు దెచ్చె
జలనోంగి బంగారు మొలక దెచ్చె

ఈబంగారు మొలక కర్థము శ్రీ ప్రభాకరశాస్త్రిగారు తాము నూతనముగా సంస్కరించి ప్రకటించిన హరవిలాసపీఠికలో గులాబిచెట్టన పన్నీరు మొలక యని సెలవిచ్చినారు. కాని వీరిచ్చిన యర్థము సరికాదని తలఁచుట కాధారములు గలవు. బంగారు మొలకను గూర్చి ప్రశంసించిన మాటయొక సుప్రసిద్ధాంధ్రకవి గలఁడు. చెళ్లపిళ్ల నరసకవి యామినీపూర్ణతిలకావిలాసములో యామినీపూర్ణతిలక సౌందర్యమును వర్ణించుసందర్భమున నామెను బంగారు మొలకతోఁ బోల్చినాఁడు. ఆపద్యమునం దిందుదాహరించెదను.

ఉ. కంటని మామిపండు కనుగంటని జాబిలిగుగ్గు తేటిమం
డ్రుంటని పూలగుత్తి మరుగంటని తళ్కుమెఱుంగుజిల్గు వా
గ్గంటని ముద్దుచిల్క తెఱఁగంటని బంగరుమొగ్గ పూలుఁడా
గంటని మారువాటి వెరగంటని క్రొన్నెలచిన్నకూన నా
గంటని తమ్మిమొగ్గ పులుగంటని ముత్తెముసుమ్ము కొమ్మయున్

సీ. కళలుదేరదు నిండు జిలుగువన్నెలగుత్తి
గమగమవలచు బంగారుమొలక
కొదమతుమ్మెద వాడుకోవని క్రొన్ననదండ
సడవసేర్చిన రతనంపుబొమ్మ
కదలకనిల్చు తొల్కరిమించుఁదీఁగె దె
బ్బ్మగ చూరగొనని కమ్మపూఁదావి
తొడరి కోయిల నంక వాసుగని యోమావి
వెలలేని జిలుగువన్నెలకోఁకారు

గీ. కాంత రతికాంత కాంతుఁ బూజింతు ననుచు
సంతసము నంత సంతసల్ దొంతరిలఁగ
సంతరించిన వింతచామంతిబంతి
వంతుకెక్కిన వలరాజుదంతి యింతి.

ద్వితీయాశ్వాసము, 70-71 ప.

పై పద్యములలోఁ గవి యుక్తవయస్సులోనున్న యామినీపూర్ణతిలకను వర్ణించు రూపకాతిశయోక్త్యలంకారమును నిరూపించెను. గమగమవలచు బంగారుమొలక యనఁగాఁ దావి యబ్బిన బంగర మని యర్థము.

ఈ బంగారుమొలక కర్థము బ్రౌణ్యనిఘంటువునఁ గలదు.

మొలక : ఈ పడుచు బంగారుమొలకవలె నున్నది. (She is a perfect beauty)

[illegible]

ఈ బంగారుమొలకకు ఆంగ్లమున నగ్గెట్ (Nugget) అని యర్థము. పూర్వకాలమున దక్షిణాపథమునుండి సార్థవాహులు సువర్ణ ద్వీపము (Java) నుండి, యీ బంగారుమొలకలను దెచ్చుచుండెడివారట. జలనోంగి యనునది ఇప్పుడు, జావా, సుమత్రా, బోర్నియో ద్వీపములలో నొక రేవుపట్టణమై యుండనోపు పూర్వము బర్మాలోని కొంత భాగమునకు రామన్నదేశ మనియు, సువర్ణభూమి యనియుఁ బేర్లుండెను *

శ్రీనాథుఁడు తిప్పయ తరుణా, చీని, తవాయి, గోవ, రమణా స్థానంబులనుండి సామాన్లఁ దెప్పించుచుండెనని చెప్పినాఁడు. కాఁబట్టి శ్రీనాథుఁడు వర్ణించిన బంగారుమొలక కర్థము గులాబీ దట్టని కాదని స్పష్టముగాఁ జెప్పవచ్చును. గొజ్జఁగినీ రనఁగాఁ బన్నీరు. గులాబీనీ రని యభిప్రాయపడి, సీసపద్యము మొదటిపాదములో కవి కర్పూరపాదకములను దెచ్చినట్లు చెప్పుటచే బంగారుమొలక యనఁగాఁ బన్నీరుమొలకయై యుండునని ప్రభాకరశాస్త్రిగారు తలంచిరి. గొజ్జఁగి పదమునకుఁ బూర్వనిఘంటువులలో గులాబీ యని యర్థము లేదు. కిట్టెలుదొర కన్నడనిఘంటువులలో గొజ్జఁగి పదమున కొకవిధమైన మల్లె లేక చామంతి యని యర్థము వ్రాసియున్నాఁడు. అట్లే మద్రాసు విశ్వవిద్యాలయమువారు ప్రచురించిన తమిళనిఘంటువునందుఁ గలదు.

గుజ్జెగె : గుజ్జిగె; గుజ్జుగె; గొజ్జగె A kind of Jasmine
సేవన్తిగె, తెలుగు, గుజరి, తమిళము కొలంగిరి.

Kittel Dicionery.

ఈ పద్యము శోధింపఁదగినది. మఱియొక వ్యాసమున నీ ప్రసంగమును జేసెదను.

Now, we have definite evidence that a portion of Burma was known in latter ages as Suvarnabhumi. According to Kalyani inscriptions(1476 A.D), Ramannadesa was also called Suvarnabhumi.

అవధి తిప్పయ 'చీని, సింహళ, తవాయి, హురుమంజి, జోణంగి ప్రభృతి నానాద్వీపనగరాకరములకు ధనకనకవస్తువాహనమాణిక్య గాణిక్యములను దెప్పించి యిప్పించువాఁడట. ఈ జోణంగిదేశ మిప్పటి తురుష్క (Turkey) పారశీక (Persia) దేశ భూభాగము. ఆనాఁటి వణిజులు పూర్వ పశ్చిమదేశములలో వాణిజ్యము సాగించుచుండినటుల శ్రీనాథుఁడు స్పష్టపఱచినాఁడు. కిట్టెల్ నిఘంటువులో జోణంగి పదమున కర్థ మిట్లు గలదు.

జోనంగ—Tbh of యవనక, An Ionian, a sunk, An Arab (తురుక, తురుష్కయవన Mr. 382. తెలుగు జోణంగి తమిళ మళయాళము జోనగ, జోనకన్—A Turkish Arab)

జోణంగిదేశ మనఁగా నిప్పటి యరేబియా, టర్కీప్రాంతభూమి యని నిశ్చయము కాఁగలదు. ప్రభాకరశాస్త్రిగా రభిప్రాయపడినట్లు మలబారుప్రాంతవిషయము కాదనవచ్చును.



శ్రీః

కుమారసంభవ విమర్శనము.

విద్వాన్ శ్రీ భక్తవత్సలము, బి. ఏ

I

కుమారసంభవ మనుపేర నిప్పుడు మనకు లభ్యమై యుండు నది పదునేడు సర్గల గ్రంథము. తారకాసురుని జంపుటయే యందలి కథ గలదు. ఇవే కాకయుం దొరకు నారవ సర్గ తరువదిరెం డవియు, నేటి వారు నవి కడపటి తొమ్మిది సర్గలును ప్రక్షిప్తములైనట్లుగా మిగిలిన వీ కథ నేడు సరియైన జెప్పగా రున్నారు. ఇంతేగాక మూర్తి కలపుర పాశాణి కుల యభిప్రాయమేమనగా పార్వతీపరమేశ్వరుల కొల్లదగుట ముందు నెనిమిది సర్గల గ్రంథభాగమే కాళిదాసు వ్రాసినట్టి దనియు, తరువాతి సర్గలు నవరో వ్రాసి కాళిదాసు గ్రంథముతోఁ జేర్చఁగా నవి యతని పేర వ్యాప్తికి వచ్చిన వనియు.

పెండ్లితోనే కథ ముగియునేని యావద్గ్రంథమునకుం బార్వతీపరిణయ మనియో గిరిజాకల్యాణ మనియో పేరు పెట్టవల యునే కాని కుమారసంభవ మను నామ మెట్లు పొసగును? కాళిదాసు తగినపేరు పెట్టనేరని వాఁడా? మహాకావ్యం బగు నతని రచనలలోఁ బ్రత్యక్షరమును భావగర్భమును సార్థపూర్ణమునై యుండునే కాని వ్యర్థమై యుండదే? ఇంకను గ్రంథమున కతఁడు పెట్టినపేరే తగక యుండునా? ప్రమాణబుద్ధితో మహాకవిహృదయము నారయుదు మేని అతఁ డుంచిన కుమారసంభవ మను పేరే గ్రంథమునకుఁ దగిన దనియు, మఱి యెవరు పెట్టు నేపేరును అంత యనురూపము గా దనియుఁ దెలిసి కొనఁగలవార మగుదుము. మహాకవియగు నతని రచనయందుఁ గాని యొక్కపదమందొలగించితి మేని యందులకు సమానాంతరమును మనము

కూర్పఁజాలియుండ డుఁగా, నిట్టి మహాకవికులగురు వగు కాళిదాసు వాడిన మాటను దొంగఁజేసి పర్యాంతరమును కాదుగదా, తన వ్యాఖ్యానాంతరమునేని యోజించి పట్టి కూర్పఁగలవాఁ డెం దుండును?

రాక్షసబాధితు లగు దేవతలు కోరు ప్రయోజనము కుమారస్వామి పుట్టుట అదే కుమారసంభవము (II 51-2) ఆప్రయోజనము సిద్ధించుట కుపాయము ఉమామహేశ్వరుల వివాహము ఘటిల్లఁజేయుటయే యని బ్రహ్మ యుపదేశించును. (II 57-61) మన్మథుని బూది (III) దేవతలు కావించిన యత్నము కొనసాగకపోయినను వివాహమేమో పార్వతీతపఃఫలముగా జరిగియే తీరును. (V, VI, VII). కుమారసంభవమునకు అద్వితీయోపాయముగా నుపదేశింపఁబడిన వివాహము నెఱవేఱుటయే కథకు ముగియుట. ఉపాయ మమోఘమైనందునం దద్గర్భితమును చేతనే వ్యంజితమైన ఫలసిద్ధిని మరల వాచ్యముగఁ 'కుమారుఁడు గల్గె' నని చెప్పుట చప్పనగా నుండును. కావుననే వ్యంగ్యార్థవచన మతఁడు చేర్చినఁగన్న కాళిదాస మహాకవి యట్లు చెప్పఁడాయెను. 'కుమారసంభవము'నకు 'గిరిజాకల్యాణ'మను పేర నొసరిన యాంధ్రగద్యానువాదగ్రంథమునకుఁ బీఠిక వ్రాయుచు శ్రీయుతులు ఒంగోలు వేంకటరంగయ్య B. A., B. L. గా రిట్లు వ్రాయుచున్నారు:

The theme of this composition as conceived by the great master-poet starts from a combined request of all the Devas addressed to Brahma, the Creator, for a leader and commander of the angelic forces to war against and destroy the Titan Tarakasura and his hosts. The artistic consummation of the conception of such a plot may well be achieved and perfected by the wedding of the Divine Pair, the world-parents, Parvati and Parameswara and need not go down to the narration of the physical embodiment of the Devine Spirit into a son." సిద్ధించిన దని చెప్పుటతో నక్కఱ లేకయే సిద్ధించిన ప్రయోజనము కుమారసంభవము ప్రధానమునఁగా తత్సాధకోపాయమగు పరిణయమునకుఁ బ్రాధాన్యము లేదు. ప్రధాన మేదో దానినే కాళిదాసు గ్రంథమునకు పేరుచేసెను. పూర్వోక్తానువాదగ్రంథమునఁ గడపటి

వాక్య మిది. "కొంతకాలమునకు గౌరీశంకరులకుఁ గుమారుఁడు జన్మించి తారకుని వధించి విశ్వశ్రేయస్సంధాయి యయ్యె" కుమారసంభవము నిట్లు వాచ్యముగఁ జెప్పియు ననువాదకులు ఆపేరు నేల తొలంగించిరో ! మఱుఁగు అనుయోగ్యంబుననే కాని క్రొత్తందనముఁ గాదుగదా !

II

రక్షకునికొఱకైన లోకుల తహతహ నియాధముగుటకు సాధనముగాఁ గాళిదాసు తారకాసురుని దురధికారప్రాభవమును వర్ణించిన తెలుఁగు వర్ణనీయము. (a) అతఁడు ఋషులసొత్తు నపహరించెను. మేరుశృంగముల నాత్మాలయములఁ గ్రీడాశైలములుగా సంతరించుకొనెను. మిన్నేటి పసిఁడితామరల నూడఁబెఱికి తనదిగ్గియలలోఁ బాదుకొల్పుకొనెను. విమానమార్గముల నొరులం దఱచూపనీయక వానిని తనసంచారమునకే యుంచుకొనెను. దేవతల హవిర్భాగముల నొడిసి తీసికొనెను. ఇంద్రుని యుచ్చైశ్శ్రవమును హరించెను. రత్నాకరముల రత్నముల నన్నిటిని నాఁచికొనెను. పుష్కలావర్తకాది మేఘములం దన దంతావళముల వప్రక్రీడకు లోఁబఱచెను. (b) తనకు లేని కల్పవృక్షములు దేవతల కేలయని వానిని తెగనఱికించెను. (c) లోకక్షేమమునకై పాటుపడు సూర్యచంద్రవాయ్వాదులం దనసేవకే కట్టువఱచెను. తన కొలఁకుల కమలములను విరియించుటయే సూర్యునకును, తన నిశావిహారములకు వెన్నెలం గూర్చుటయే చంద్రునకుఁ, తనకు పువ్వులం జేర్చిపెట్టుటయే ఋతువులకును, తనకుఁ జామరముల వూఁచుటయే అచ్చరలకును వారి శిరోరత్నముల వెలుఁగునం దననగరము బ్రకాశింపఁజేయుటయే వాసుకి ప్రముఖసర్పరాజులకును- పనులుగాఁ గల్పించెను. (d) లోకములం దాఱుమాఱు గావించెను. సూర్యున కెండకాలమున సైతము వేఁడిమి లేకుండునట్లును, వెన్నెలకు పెరుగుట, తరుగుటలు లేకుండునట్లును, వాయువునకు విశృంఖలసంచారము లుడుగునట్లును, ఋతువులకుం గ్రమప్రాప్తి మాని [illegible] చలి మున్నగు ధర్మములు దక్కునట్లును

చేసెను. తారకాసురుని దురధికారంపుం బ్రాధనము సహింప నెవరికిని సాధ్యపడదయ్యెను. కానుకలు పెట్టి సుముఖుంజేసికొందమా యన్న, దుర్జనుం డగుటచే నతండు ప్రత్యపకారముచే నణంగునే కాని ఉపకారములకు లొంగఁడు. పోరి జయింతమా యన్న విష్ణువునంతటి దేవునకుం గూడ నది యసాధ్యమాయెను. కావుననే కుమారస్వామి యవతరింప వలసివచ్చెను. అదే ఏతత్కావ్యప్రతిపాద్యప్రయోజనము.

తారకాసురసంహారసమర్థుఁడగు చమూపతి నొకనిఁ బ్రసాదింపుమని దేవతలు బ్రహ్మదేవుం బ్రార్థింప నావేల్పుఁ బెద్ద యుమాశంకరుల కుమారుఁడే యట్టిఁ డగునని, యుమాసౌందర్య మీశుని చిత్తము నాకర్షించునట్లు చేయుటయే వారి వివాహమునకు ఘటిల్లఁజేయు నుపాయమనియు నుపదేశించెను. ఆయుపాయము సాహాయకుఁడగుటకు హేతువైన యందరిలోను మేమనఁగా, ఈశుని యాశితంగూర్చిన విస్మృతి. ఇక బ్రహ్మదేవునకే క్రమ్మరవ నింక దేవత లితరు లంపుకు లోనగుటలో వింతలేదు. దేవతలు మన్మథుం బూన్చిరి. మన్మథోద్యోగము

(సశేషము)

దర్శనసమీక్ష.

సాహిత్యశిరోమణి, భాషాప్రవీణ.
చిలుకూరి వీరభద్రశాస్త్రి

(అనువృత్తము)

నకులీశపాశుపతదర్శనము.

ఈ దర్శనమున నీశ్వరుఁడే జీవసంసారబంధము దొలఁగించుటకయి కార్య, కారణ, యోగ, విధి, దుఃఖాంతములు అను నైదుతత్త్వములు ప్రతిపాదింపఁబడినవి. పశు, పశుపతిశబ్దము లిక్రిందివిధము నభియుక్తులచే నిర్వచింపఁబడినవి.

శ్లో. బ్రహ్మాద్యాః స్థావరాంతాశ్చ పశవః పరికీర్తితాః.
తేషాం పతిర్నాయకో యస్మాచ్ఛివః పశుపతిః స్మృతః.

పశువులు జీవులు. పశుపతి యీశ్వరుఁడు. చేతనాచేతనాత్మకమగు ప్రపంచమునఁ గల పదార్థజాతి యంతయు కార్యము. ఈశ్వరుఁడు కారణము. ఇతఁడు స్వతంత్రుఁడు. జపము, ధ్యానము, మున్నగునది యోగము. మూఁడుకాలములయందు స్నానము, భస్మస్నానము మొదలగునది వ్రతము. పాశముల విడి యీశ్వరుఁ డగుటయె దుఃఖాంతము. వీరిమతమున మోక్ష మీదుఃఖాంతమే. ఈ పంచతత్త్వాత్మక మగు పాశుపతతంత్రమువలననే ముక్తి కలుగు నని వీరినమ్మిక. కావుననే—

శ్లో. జ్ఞానమాత్రే పృథక్శాస్త్రం సాక్షాద్దృష్టిస్తు దుర్లభా,
పంచార్థాదన్యతో నాస్తి యథావత్తత్త్వనిశ్చయః.

అని యభియుక్తవాక్యము.

శైవదర్శనము.

కర్మాదినిరపేక్షుఁ డీశ్వరుఁడు కారణ మనుపక్షమున వైషమ్యము, నైర్ఘృణ్య మనెడి దోషము లీశ్వరునకుఁ దటస్థించును. అని [illegible]

మూవారు ఈశ్వరుని కర్మసాపేక్షుఁడను కారణ మని యంగీకరించుటయేకాక [illegible] తత్త్వములను [illegible] రితిగా నంగీకరించిరి ౧ పతి. ౨ పశు. ౩ [illegible] [illegible] ౬ కారణము వానిలో పతి శివుఁడు. నిత్యజ్ఞాన [illegible] అనిత్యమును [illegible] అనుపత్వము [illegible] [illegible] కర్మ శక్తి యను భేదములతోఁ గూడినది పాశము. (జీవబంధము) [illegible] జగత్కార్యావారణము కారణము.

శ్లో. [illegible]
[illegible]

ఈతత్త్వములను [illegible] తెలిసికొనుటవలనఁ బాశవిమోచన మగును. దానిచేత [illegible] గూఢమయిన మోక్షము లభించు నని యీ దర్శనకారుల సిద్ధాంతము.

ప్రత్యభిజ్ఞాదర్శనము.

ఈ [illegible] మాహేశ్వరులు. వీరు మోక్షప్రాప్తికై ప్రత్యభిజ్ఞయే ([illegible] అదే యిది యని తెలియుట) ప్రధాన మగు సాధన [illegible] ఈశ్వరుఁడు పూర్ణుఁడు, స్వతంత్రుఁడు. కావున జగత్తును [illegible] కర్మాదిసాధనమును దేని నపేక్షింపఁడు. తన యిచ్ఛచేతనే యంతయు నిర్మించును.

చైతన్యము జీవేశ్వరులకు సహజము. కావున జీవులు పరస్పరము భిన్నులయినను నీశ్వరునికంటె భిన్నులు కానేరరు. పరమేశ్వరునిలో జీవతాదాత్మ్య మనుభవసిద్ధము. కావున జీవులచే నీశ్వరునితోఁ దాదాత్మ్యమును బొందుటకై ప్రత్యభిజ్ఞ యాశ్రయింపనగును.

ప్రత్యభిజ్ఞ యన 'నేను ఈశ్వరుఁడను. ఈశ్వరునికంటె భిన్నుఁడను గాను.' అను సాక్షాత్కారము. కేవల మట్టి సాక్షాత్కారము చేతనే ప్రకాశమున్ను, మోక్షముఁ గూడ లభించును. మోక్షమునకయి

ప్రాణాయామాదులయపేక్ష వీరిమతమున లేదు. శరీరము నెండింపఁ జేయుట, భస్మస్నానము, జపము, హరిచర్య చేయుట మోక్షమున కనవసరము.

ఈశ్వరునివలెనే జీవుఁడు చైతన్యస్వరూపుఁడయినను మాయావృతుఁడగుటచే నీశ్వరాంశత్వము భాసించుటలేదు. ఈశ్వరునివలె పరిపూర్ణ చైతన్యస్వరూపుఁడై భాసించుటకుఁ బ్రత్యభిజ్ఞ యత్యంతాపేక్షితము. ప్రత్యభిజ్ఞాబలముచే "పూర్ణచైతన్యాత్మత్వమే మోక్షము" అని ప్రత్యభిజ్ఞాదర్శనకారుల యభిప్రాయము. ఈవిషయమై పెద్దల యభిప్రాయ మీ క్రిందిరీతిది—

శ్లో. తైస్తైరప్యుపయాచితై రుపనతః తన్వ్యాః స్థితోఽప్యంతికే
కాంతో లోకసమాన ఏవ మపరిజ్ఞాతో న రంతుం యథా,
లోకస్యైష తథానవేక్షితగుణః స్వాత్మాపి విశ్వేశ్వరో
నైవాయం నిజవైభవాయ తదియం తత్ప్రత్యభిజ్ఞోదితా.

రసేశ్వరదర్శనము

పారదము (పాదరసము) మున్నగు శబ్దములచే వ్యవహరింపఁబడెడు నీరసము కొందఱి యాశయపుఁగు నీశ్వరుఁడు. రసేశ్వరుఁడు. ఈరసేశ్వరుఁడు శరీరమునకు దృఢత (బలము) నొసంగి ముక్తికి హేతువగునని తలంచుమహేశ్వరులు రసేశ్వరులనఁబడుదురు. వారలచే రచింపఁబడిన దర్శనము రసేశ్వరదర్శనము.

వీరిమతమునను జీవాత్మలు చైతన్యస్వరూపులగుటచే నీశ్వరస్వరూపులే. పాదరసమును సేవించి దానివలన నగుశరీరదార్ఢ్యముచే నీశ్వరత్వప్రాప్తిరూపమగు జీవన్ముక్తియు నగు. ఆజీవన్ముక్తినే మోక్షముగ నంగీకరింతురు. జీవించియుండఁగా నగు ముక్తి జీవన్ముక్తి. ముక్తియన మూలాజ్ఞానము నశించుటచేత నగు నిజస్వరూపప్రాప్తి. ఆజ్ఞానము చే సాధింపవలయును. 'తమేవ విదిత్వా' అని శ్రుతి. ఆత్మతత్త్వ జ్ఞానమును

కేవలతత్త్వజ్ఞానము. 'తత్త్వమసి,' మొదలగువాక్యములవలనఁ గలుగు జ్ఞానమే మోక్షసాధనము; జ్ఞానము అభ్యాసాతిశయమువలన లభించును. అభ్యాసము చేయవలయునన్నచో శరీరబల మత్యంతావశ్యకము.

శ్లో. ఇతి ధనశరీరభోగా న్మత్వా౽నిత్యా న్సదైవ యతనీయం,
ముక్తౌ సా చ జ్ఞానాత్ తచ్చాభ్యాసాత్ స చ స్థిరే దేహే.

శరీరస్థైర్యము పారదాభిధానవాచ్యమగు రససేవనముచే లభించును. ఆ రసమునకు పారద మను పేరు 'పారం దదాతి పారదః' అను వ్యుత్పత్తిచే సంసారముయొక్క యావలియొడ్డును బొందించుటచేఁ గలిగినది. దీనివిషయమునఁ బెద్దలు —

శ్లో. సంసారస్య పరం పారం దత్తే౽సౌ పారదః స్మృతః
పారదో గదితో యస్మా త్పరార్థం సాధకోత్తమైః.

అని చెప్పెదరు. ఈ పాదరసము సాక్షాత్తు మోక్షము నొసఁగఁజాలదయి నను మోక్షసాధనాభ్యాసమునకుఁ గావలసినశరీరపాటవము నొసంగి మోక్ష మీయఁగల దని వీరియాశయము.

కావున జీవన్ముక్తి కోరు ముముక్షువు మొట్టమొదట పాదరసమును సేవించి శరీరపుష్టిని సంపాదింపవలయును. అనంతర మాత్మతత్త్వ మభ్యసింపవలయును. ఆయభ్యాసమువలన మిథ్యాజ్ఞానము సమూలముగ నశించి జీవన్ముక్తి యొదవును.

ఇతరదర్శనకర్తలు శ్రవణము, మననము, నిదిధ్యాసనము, మున్నగుసాధనములచే జీవన్ముక్తి యగునందురు [illegible] అంగీకరించిరి గాని జీవన్ముక్తి నొప్పుకొనరు. మఱియు "శ్రు. తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే అథ సంపత్స్యే; శ్లో. వద్ధ్వో౽పి ముక్తస్తు దగ్ధేతా పిండపాతనే, కరాపులోవ తాఽపి ప్రత్యక్షా నోపలభ్యతే" అని శ్రుతిస్మృతులందు దేహపాతానంతరమే ముక్తి చూపఁబడినది. ఈపరిదృశ్యమానమగు దేహ మాఱుకోశముల (ధాతువుల)చే నిర్మిత మను ప్రసిద్ధము. వానిలో చర్మము, రక్తము మాంసము, అను మూఁడుకోశములు తల్లి

శరీరము వలన వచ్చును. వేదన్ను, ఎముకలు, మజ్జ యనెడి మూఁడు కోశములు తల్లిదండ్రులవలనఁ బొందఁబడును. ఇట్టి యీకోశముల వలన నిర్మింపఁబడిన యీశరీరము నాశము నొందుట యెల్లరకుఁ బ్రత్యక్షము. అట్టిసమయమున జీవించియుండఁగా జీవన్ముక్తి (శాశ్వతకైవల్యము) కాంచుట యెట్లు పొసఁగ దని యందురు.

కాని తల్లిదండ్రులవలన నగు షాట్కౌశికదేహమున కస్థిరత (నాశము) అగుఁగాక. పారద, అభ్రక పదములచే వ్యవహరింపఁబడు హరగౌరీసృష్టివలన నయినశరీరము నిత్యము (అనపాయము.) అందు హరసృష్టి పారదము గౌరీసృష్టి, అభ్రకము ఇట్టివిషయము ప్రతిపాదితము-

శ్లో. అభ్రకస్తవ బీజంతు మమ బీజంతు పారదః

ఈశ్వరుని శరీరమువలనఁ గలిగినదగుటచేఁ బాదరసమునకు 'రసేశ్వర' మనెడిపేరు. ఇట్టి రసేశ్వరమును (పారదమును) సేవించుటచే దాని సంపర్కము వలన ననపాయమగు శరీరము లభింప షాట్కౌశికదేహముఁ గూడ ననపాయి యగుచునిలుచును. మఱియు నీషాట్కౌశిక దేహము గౌరీసృష్టివలన నగుశరీరసంపర్కముచే దివ్యము, దృఢతరము, కూడ నగును. లోహము పారదభేద మగు కణతాపవేధిసంబంధమువలన సువర్ణ మగుట యనుభూతము. రసార్ణవమున నీవిషయ మిట్లు చర్చింపఁబడినది.

శ్లో. యే చాత్యక్తశరీరా హరగౌరీసృష్టిజాం తనుం ప్రాప్తాః
ముక్తాస్తే రససిద్ధాః మంత్రగణః కింకరో యేషాం.

అట్టిమనుజుఁడు జీవించియుండఁగనే ముక్తుఁడగుటలో విప్రతిపత్తి యేమియు లేదని వీరి రాద్ధాంతము.

కావున దర్శనకారులచే నంగీకరింపఁబడిన జీవన్ముక్తి కరతలామలకము వలె రసేశ్వరసేవనముచేఁ బ్రత్యక్షమగుటలో సందేహ మేమియు లేదు. జీవన్ముక్తియే లేదన రామానుజాదు లుపేక్షార్హు లని వీరియభిప్రాయము.

శ్లో. యస్యాత్ ప్రాకరణాభిమోచనధియాం సాధ్యః ప్రకృత్యా పునః
సంపన్నః సహతే న దీవ్యతి పరం వైశ్వానరే జాగ్రతి
జ్ఞాతో యద్వ్యతరం నవేదయతి చ స్వస్మా త్స్వయం ద్యోతతే
యో బ్రహ్మైవ న దైన్యసంస్కృతిభయా త్వాసా దసా పారదః.

ఈవిధముగ రసమునకు పరబ్రహ్మ సామ్యాంగీకారమునకు 'రసో వై సః రసం హ్యేవాయం లబ్ధ్వా నందీ భవతి' అను మూర్ధన్యప్రమాణమగు శ్రుతి యున్నదని వీరగర్జనము.

పాణిని దర్శనము.

పాణినిచే రచింపఁబడిన సూత్రములు, వానిననుసరించి రచించిన వార్తికములు, భాష్యమును గలసి 'పాణిని దర్శన' మనఁబడును.

వీరలు జగత్తునంతకుఁ గారణముగ నద్వైతులు బ్రహ్మము నొకఁ జేతనత్త్వముగ నంగీకరించినట్లు 'స్ఫోట' మను పేరుకల, నిరవయము, నిత్యము నగు 'శబ్ద'మను తత్త్వము నంగీకరించుచు దానినే బ్రహ్మ మందురు. వాచకమగు స్ఫోటశబ్దమునకు వాచ్యమగు బ్రహ్మము నభేదమగుటచే 'స్ఫోట' యే శబ్దబ్రహ్మ మగుటకు సందియము లేదందురు.

మఱియు శబ్దములన్నియు నర్థము చెప్పవలెనన వాయాయి సత్తలను (స్థితులు) జెప్పినను వాయాసత్త యంతయు బ్రహ్మసత్త యగుటచే బ్రహ్మమే యన్నిశబ్దముల కర్థమయి యుండును. కావుననే శబ్దము నుచ్చరించినను బర బ్రహ్మోపాసనవలనఁ గలుగు ఫలితము (పుణ్యము) లభించును. 'యోర్థస్స శబ్దః యశ్శబ్దస్సోఽర్థః' యను తాదాత్మ్యము వీరి కభిమతముగదా. ఇట్టి శబ్దబ్రహ్మోపాసన శుద్ధముగాఁ జేసిన బ్రహ్మము నొందుటయందు సందియము లేదని వీరలయభిప్రాయము. స్మృతి. శ్రుతి.

"శబ్దబ్రహ్మణి నిష్ణాతః పరం బ్రహ్మాధిగచ్ఛతి".

"ఏకశ్శబ్దః ...... కామధుగ్భవతి ...... అని. జీవుఁ డనియు నీశ్వరుఁడనియు భేదము లేనియద్వయతత్త్వమునకు భేద మెట్టులు కల్పిత

మీమాంసకులనే వాచకమనియు, వాచ్యమనియు, వానికి సంబంధమనియు, నిదియంతయుఁ గల్పితమే. కావున నట్టి స్ఫోట బ్రహ్మమునకుఁ గలవాస్తవికైక్యము గాంచుచోఁ బ్రత్యగభిన్నము, స్వయంజ్యోతీరూపము నగు బ్రహ్మ మభివ్యక్త మగును. అద్యాదియే మోక్షము. స్ఫోటరూపమగు నీబ్రహ్మమునందు రజ్జువునందు సర్పమువలె నీప్రపంచ మంతయు వివర్త భావము నొందును. కావుననే యాద్యసృష్టి యంతయు శబ్దరూప మయినది. ఈవిషయమును శ్రుతిస్మృతులైకకంఠ్యముతో నిట్లు నుడివినవి.

శ్రు. "ఋఙ్మయో యజుర్మయః సామమయో వై రాజః పురుషో వై యజ్ఞః తస్యైతా లోకం పృణాస్త్రిస్ర ఆహుతయ స్త్రావై త్రయో లోకాః"

శ్రు. "ఏష వై ఛందస్యః సామమయః ప్రథమో వై రాజః పురుషో యోఽన్న మసృజత, తస్మాత్పశవోఽజాయంత. పశుభ్యో వనస్పత యో వనస్పతిభ్యో ఽశః"

శ్రు. వర్ణేన విశ్వా భువనాని జజ్ఞే తాని ఇత్సర్వ మమృతం యచ్చమర్త్యం." అని

స్మృ. సూత్రభాష్యమున "శబ్ద ఇతిచేన్నాతః" అను సూత్రముచే శబ్దపూర్వకమగు సృష్టి చెప్పఁబడినది. దీనిని నాచార్యులవా రిట్లు నిర్ణయించి యున్నారు. "కథంపునః రవగమ్యతే శబ్దాత్ప్రభవతి జగదితి?" "ప్రత్యక్షానుమానాభ్యాం" ప్రత్యక్షం శ్రుతిః ప్రామాణ్యం ప్రత్యనపేక్షత్వాత్, అనుమానం స్మృతిః, ప్రామాణ్యం ప్రతి సాపేక్షత్వాత్.

శ్రుతి. "సమనసా వాచా మిథునం సమభవత్."

స్మృతి. అనాదినిధనా నిత్యా వాగుత్సృష్టా స్వయంభువా
ఆదౌ వేదమయీ దివ్యా యతః సర్వాః ప్రవృత్తయః
నామరూపం భూతానాం కర్మణాం చ ప్రవర్తనం
వేదశబ్దేభ్య ఏవాదౌ నిర్మమే స మహేశ్వరః

సర్వేషాం తు స నామాని కర్మాణాం చ ప్రవర్తనం
వేదశబ్దేభ్య ఏవాదౌ పృథక్సంస్థాశ్చ నిర్మమే.

అని పరబ్రహ్మము శుద్ధస్వరూప మయినచో నీస్ఫోటశబ్దము వ్యక్త మగుపరబ్రహ్మస్వరూపముగా నుండును. ఎప్పుడు పరబ్రహ్మమునకు శక్తితో సంబంధము కలుగునో యప్పు డాఘాతము (దెబ్బ) కలుగుటచే సూక్ష్మధ్వని కలుగ స్ఫోటశబ్దము వ్యక్త మగును. దానినుండి 'బహుస్స్యాం ప్రజాయేయ' అను ప్రాథమికేచ్ఛారూప మగుకార్యము జనించును. ఆ యిచ్ఛానంతర మనేకము లగు పదార్థము లుత్పన్నము లగును. పదార్థము లన్నియు నవిద్యాకల్పితము లగుటచే వాస్తవికములు కానేరవు. కావున స్ఫోటరూప మగుపరబ్రహ్మనకాశమునుండి వివర్తరూపముగ మాయికమగు నీసృష్టి యగుటచే నాస్ఫోటబ్రహ్మము శుద్ధముగఁ దెలియుటవలన మోక్షము లభించునని వీరి నిశ్చయము ఈవిషయమునకయి పెద్దల యభిప్రాయములు.

'అనాదినిధనం బ్రహ్మ...'
'స్వరూపజ్యోతిరేవాంతః సూక్ష్మా వాగనపాయినీ
తస్యాం దృష్టస్వరూపాయాం అధికారో నివర్తతే'
"ఇద మాద్యం పదస్థానం సిద్ధిసోపానపర్వణాం
ఇయం సా మోక్షమాణానా మజిహ్మా రాజపద్ధతిః
'అక్షరాణా మకారస్త్వం స్ఫోట స్త్వం వర్ణసంశ్రయః' అని.

స్ఫుటత్యర్థోఽస్మాదితి స్ఫోటః అను వ్యుత్పత్తిచే స్ఫోట యన శబ్దము. వాక్కు శబ్దము నాలుగు తెఱఁగులది, పర - పశ్యంతి - మధ్యమ - వైఖరి యని. అందు మూలాధారచక్రమునఁ గలవాయువునకు సంస్కారకము మూలాధారస్థము, శబ్దబ్రహ్మరూపము, స్పంద శూన్యము, బిందురూప మయినది 'పరావాక్కు.' నాభిపర్యంతము వచ్చిన వాయువుచే నభివ్యక్త మయిన మనస్సునకుగోచరించునది 'పశ్యంతీ వాక్కు.'

(సశేషము)

కళాపూర్ణోదయము.

దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి

(అనువృత్తము)

9. మధురలాలసను వర్ణించు సందర్భమున

"సంజఁ గెంపారు సన్నపు జలదరేఖ
యందు నొక్కింత మినుమినుకు మనుచుఁ దోఁచు
చిన్నతారకగతిఁ రాజిల్లుచున్న
చెలువ వలమోవి మొలఁగునఁ బలుకుఁబడిని"

ఈ పద్యము వ్రాఁతప్రతులందొ నొకట లేకట బహుళ వావిళ్ల సరస్వతీప్రతులలో మాత్రమున్నది. ఉన్నను శ్రీ శాస్త్రిగారికిఁ బ్రక్షిప్తమని తోఁచినదఁట. దీనిని మూలమునఁ జేర్చలేదు. పరిశీలింప నీపద్యము ప్రకరణవిరోధము గల్పించదు మఱియు నెల్లూరి వ్రాఁతప్రతి గొంచెము భేదముగ నుండుటంబట్టి నూతన ముద్రితమున గ్రహింపఁ బడినది. అపాఠము సవ్రతముగాఁ గూడ నున్నది.

"సంజఁ గెంపారుసన్నంపుజలదరేఖ
యందు నొక్కింత మినుమినుకు మనుచుఁ దోఁచు
చిన్నతారలగతిఁ రాజిలెడుఁ జెలువ
వలువపున మోవిమలఁగునఁ బలుకుఁబడిసి"

(౭. ౧౩౧. శ్రీ.)

మాటలాడునపుడు మోవిమలఁగుననున్న యామె పలువరుస సంధ్యా రాగాంకితమగు జలదరేఖయందున్న చిన్నతారలరీతి విరాజిల్లెనని యున్వయము. మఱియు నియ్యది ప్రక్షిప్తము కాదనుటకును బింగళి సూరనార్యునిదే యనుటకును బ్రభావతీప్రద్యుమ్నమందలి యీక్రింది పద్యము గూడ నొక్క సాక్ష్యమీయఁగలదు. ఈపద్యచ్ఛాయయు, పదములును గూడ సద్దానియందున్నవి.

"మృదులపవనాహతి నొకింత గదలియాడు
పల్లవముమాటునను దోఁచు మొల్లమొగ్గ
చాలుగతిఁ బల్కుబడి మోవిచాటునఁ గనఁ
బడుచు నింతి పలువరుస కాంతి మెరయు" (ప్రభా. ౫. ౯౭.)

10. మఱియు నీసందర్భముననే
"అతను దళవిశావిజయకీర్త్యంకురముల
మీఁద మనసుపుగ వెలువడి మెఱయు విత్తు
లతివపదనఖములు వానియంతికమునఁ
జలువ కిడిన లతావిశేషంబు మేరు"

(౭. ౧౩౭. వా. బ ౧౪౧. ప్రౌ.)

ఇట "వెలువడి మెరయువిత్తు. క. ఖ. గ. మెఱయు. ఫ. వెలువడు మెఱుము. నా భవరణ" అని చిత్తులో వ్రాయించిరి. "మనసు వగ వెలువడు మెఱయు విత్తు" అని మూలమం దిచ్చిరి. ఇట నీ దిద్దుపాటక్కఱ లేకయే పద్యార్థము సరిపడఁగలదు.

ఈ యువతియొక్క పై భాగమునకున్న పదనఖములు మదనుని విజయకీర్త్యంకురములపై భాగమునయున్న ప్రకాశించువిత్తులవలె నున్న వని యన్వయము. అంకురముల మార్దవము ప్రేళ్లకును బీజభాగముల పోలిక గోళ్లకును గలదని ఫలితము.

11. (౭. ౧౪౮ ప్రౌ.) పద్యమున మధురలాలస క్రీఁగంట విభుని గాంచినప్పుడు ఆకన్నులు రెండును ఎదురుపడు రతిస్మరుల యాందలములవలె నున్నవని వర్ణించు సందర్భమున వర్ణ్య మాంబద్యమునందు లోపించి ముద్రితముల నున్నది. 'తృష్ణఁ బొలిచె' అన్నది ముద్రణ ప్రమాదము. 'శోల్కులు దలిర్ప' అని వావిళ్ల సర్వతిపాఠములు. 'శోల్మ్యలుదలిర్ప' అని బహారి ప్రతి. ఇందు 'దృష్టు' అను పాఠము 146 నంబరు గల తంజనగరప్రతిలో దొరకినది. 'శోల్కులుఁదలిర్ప' అను పాఠము శ్రీ సూర్యరామాంధ్రనిఘంటు వెతినది. మఱియు నిందలి 'కడవళ్ల' అన్నచోట 'కడపట్ల' అని చిన్నయసూరి పాఠము. 'పట్టుపడాల' అన్నచోట 'పట్టుసడాల' అనియు 'శోలుకులుదలిర్ప' అనియు నేలాటూరుప్రతి పాఠము. వీనినుండి యన్వితమగు పాఠము గ్రహింపఁబడినది. మఱియు నీపద్యమందలి 'అబ్బురపుదండెలు' అని ముద్రిత

మూలలోని పాఠము (శ్రీ) మల్లాదివారు జయంతిప్రతినిబట్టి 'అంబరపుదండలు' అని మార్చియున్నారు. దీని కర్తృత్వమో తెలియదు. సరిగదా యాదిప్రాసపాటున యతి చెడినది. కాని యాపాఠమును వేలూరిప్రతిలో జొన్నలోఁ జేర్చిరి. ఈపద్యార్థము కష్టగ్రాహ్య మగుటచే దీనిభావము వెన్నెలలో వివరింపఁబడినది.

(12) కళాపూర్ణుఁడు మధురలాలసపాట విని యద్భుత మందిన సందర్భమున :—

"స్వామికి శాల్తి దోఁచిన సహించుటగాని నిజంబు చెప్పనే
నేర మహాంగన ప్ర ధరణీవర యింకను నీవు మెత్తురో
దీరని వార్తలింకను పిడుగఁ బల్కెదవీనె లేద... ..."

(౭. ౧౯౬. వా. ౫, పు. ౧౯౭ మ. ౨౦౩ శ్రీ.)

ఈపద్యమందలి 'నీవు' అనుపదమున కన్వయము లేదు. మూలప్రతియు నిట్లే యున్నది. కాఁబట్టి యట 'నీకు' చేర్చి మల్లాదిప్రతి 'నాసవరణ' మన్నది.

"...ధరణీవర యింక వినుండు..." అని వేలూరి వావిళ్లప్రతి పాఠము. దీనినే నూతనముద్రితము గ్రహించినది. కానఁ బ్రత్యవరింపవలసిన పని లేదు. మిగిలిన చిన్నమార్పులును వేలూరిప్రతియందలివే.

(13) కళాపూర్ణుని చైత్రయాత్రా సందర్భమున :—

"క్రొవ్వఁ జాఁజులఁ బ్లీ తోలుతగాఁ దమలమ
మొనల గల్పలుచుచమూవతులును"

అని పూర్వముద్రితప్రతులపాఠము.

"మొన లగలుచుచమూవతులును" ౮. ౩౦ ము. శ్రీ. అని మల్లాదివారిపాఠము. ఇట వీరు "మొనల గల్వలుచు, ప ఫ. ఖ. 'గల్వరచు' క గ. సవరించితిని" అని చిత్తులో వ్రాసిరి. ఈయర్థసిద్ధికై 'గల్పలుచు' 'గప్పలుచు' గా నూతనప్రతి గ్రహించినది. ఇట 'మొసల వేర్పలుచు' అని వేలూరి వావిళ్లప్రతి. ఇది యర్థపుష్టికన్ను నుంచిపాఠము. ఇట 'సవరణ' అవసరము లేదు.

(14) లక్ష్మీనారాయణులకథ పదభ్రంశము :—

"అరయు సకలస్థలు సనగా
శరధు లమ్మానవయము లచట శతకోన్ని నయము
ప్ర రక్తకరతితంతర..." ౪. ౨౧౦ మల్లా.

మాతృకయం దిన్నిట పీఠిక మిల్లే యున్నది. ఇట మల్లాదిప్రతి "శతకోన్న, ఖ. గ. లలో వ్రాతి సందిగ్ధముగా నున్నది." అని చిత్తులో సూచించినది. ఇట నూతనమాతృకయున :—

"శరధు లమ్మనేమయము లచటం జటులోన్నినయము
ప్రరక్తకరతితంతర..." ౪. ౨౧౭ ప్రా.

అను పాఠము గ్రహించినది. ఇది 'శతకోన్న, శతకోన్న' అను వానికన్న సుందరముగా నున్నది. అర్థము సరిపడినది.

(15) అధ్యాత్మవర్ణనావసరమున :—

"చెలువొందు మాణిక్యసింహాసనమున స
హస్రదళాబ్జకర్ణికంబునందు" ౪. ౨౨౭ పా.

"...స,హస్రదళాబ్జకర్ణికాంతరమున" ౪. ౨౨౮ మల్లా.

ఇట వీరు "కర్ణికంబునందు, అన్నిట యతి పోయినది. సవరించితిని." అని పేర్కొందు చిత్తులో వ్రాయించియున్నారు. ఇట నెల్లూరి వ్రాతప్రతిలో "స, హస్రదళాబ్జమధ్యంబునందు" అని సర్దుబాటైనపాఠము లభించినది. యతియు సరిపడినది. ఈపాఠమే నూతనప్రతి చేరియున్నది. (చూ. ౪. ౨౩౪ ప్రా.) కానకిట సవరించుటకవసరము లేదు.

ఇంకను పెక్కుస్థలముల శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు పాఠములను 'నాసవరణ' అనుచు సవరించిరి. మఱియు వారు తాళపత్త్రప్రతులు గాంచినపుడు కొన్నిచోట్ల విధిగా నుండితీరవలసిన పాఠములు వానిలో లభ్యములు గాని వానిని దప్పనిసరిగా దిద్దియుండరు. దిద్దకున్న వాని కన్వయము లేదు. అట్టిదిద్దుపాటులు నూతనప్రతి "తిరుపతి. నెల్లూరు. తంజనగర" ప్రతులయందు లభించినట్లు చివర

'నూతనపాఠము' లలోఁ జూపినది. జరూర, సరస్వతి, వావిళ్లప్రతులం దాయాతావు లర్థభంగములుగాఁ గానరావు. వానిని విస్తరభీతిని ప్రత్యేకముగా వివరింపక పద్యసంఖ్యలను మాత్ర మిచ్చుచున్నాను. చివరి నూతనపాఠములలోఁ జూచి శ్రీశాస్త్రిగారి కిలిన "సవరణలు" ఏయే ప్రతులయందు దొరకినవో పాఠకులు సూచనముగ గ్రహింతురుగాక.

ఆశ్వాసము.	వల్లాదిప్రతిపద్యసంఖ్య.	నూతనప్రతిపద్యసంఖ్య.
3	58	60
3	157	158
4	20	.21
4	181	182
4	203	205
5	64	64
5	69	69
7	78	78
7	100	102

ఇట్లు శ్రీసూర్యనారాయణశాస్త్రిగారు చేసిన 'సవరణ' లలోఁ గొన్ని చేయనవసరము లేనివియుఁ, గొన్ని ప్రతులలో నున్నవియు నై యున్నవి.

యతిభంగములు.

మఱియు నీకళాపూర్ణోదయముద్రితప్రతులలోఁ బెక్కుతావుల యతిభంగములు గానవచ్చుచున్నవి. వ్రాతప్రతులు గాంచుచో నీయతిభంగములే కాక వ్యాకరణ ఛందోభంగములుగూడ కుప్పతిప్పలుగ సంభవించె. ప్రకృతము వాని నంటక వావిళ్లవల్లాదివారిప్రతులందు గోచరించిన యతిభంగములను, వానికెదురు నూతనప్రతి గ్రహించిన సాధుపాఠములను జూపెదను.

(1) ప్ర. త్రైలోక్యస్తుత్యల స్పందనల సరయశోధనసర్తా హ్వయ......, ౧. ౪౬ మల్లా. ప్రతిలో మూడు యతిస్థానములు. అందు మొదటిసంయుక్తాక్షరమున కొకటి గ్రహింపబడి యతి నిలుపబడినదో చివరిదానికి సర్దానికే సరిపడని పదము గలదు. పై పాదమున మూడవచోట జరుగు సరసతిలావణ్యమల్లాది వారల ప్రతులలో యతి చెడి యున్నది "త్రైలోక్యస్తుత్యల స్పంద నుల సరయశోధన్య......" ౧. ౪౬ శ్లో. అని నూతనప్రతిలో లభించిన పాఠము. ఇం దాదోషము తొలఁగినది.

(2) "వలపులకునికరచిందివారువమ దొలుక" 3. ౬౬ మ. ఇది గీతపాదము. మల్లాదివారిట "పావరము. క. గ. పాఠము ఖ" అని చిత్తులో వ్రాయించిరి. యతి పోయినసందర్భము గమనింపరైరి. ఇట.

"వలపులకునికరచిందివార్వముల్ దొలక" అని వావిళ్ళవారప్రతి బరూరిప్రతులపాఠము. ఇందు యతి పోలేదు. ఈపాఠమే నూతనప్రతి గ్రహించినది. (చూ. 3. ౬౮ శ్లో.)

(3) "అనంగ దనూలత ల్సైయయ సరీరవహంబున కోర్వలేక పెం" అని మల్లాదివారిప్రతి. ఇది చంపకపాదము. శ్రీశాస్త్రిగారిట "సర్వరహం. క. ఫ. బ" అని చిత్తులోఁ జూపిరి. ఇదియే సరియైనపాఠము. మూలమున నున్నపాఠము యతి తప్పినది. ముద్రితము లన్నిటను మంచిపాఠమే గ్రహింపబడినది.

"...అనంగ దనూలత ల్సైయయ సర్వరహంబున కోర్వలేక..."

(3. ౬ శ్లో. త్రిప్రతి.)

(4) సదయత్వంబున నొక్కరొక్కరకు నిచ్చో నవ్వరన్ లేర" అని (3. ౧౫౭ మల్లాదిప్రతి.) ముద్రితప్రతు లన్నిటను యతి తప్పిన పాఠమే యున్నది. ఇది మత్తేభపాదము. పై పాదమున స్వరమైత్రి లేదు.

"సుదయ............ఇచ్చో నవ్వరన్ లేర, యా"అని యే యారిప్రతి. దీనినే నూతనప్రతి చేకొన్నది. (చూ. 3. ౧౫౮. శ్లో.)

(5) "నాకు మరుఁడు నిన్ను నేలు మనరా కునికిన్" అని 3. ౨౮3. మల్లాదిప్రతి ఇట యతి తప్పినది. ఇది కందపద్యపాదము. ఇచట శ్రీ సూ. శా. గారు "నిలుమనసన్ రా, క. ఫ. బ. అని దిద్దుబాటుఁ గూడ వ్రాసిరి. కాని యిట ముద్రితము లన్నిటను "నాకు మరుఁడు నిన్ను నిలు మనన్ రాకునికిన్" అను నిర్దుష్టపాఠ మున్నది. నూతన ముద్రణము కూడ పై పాఠమే గ్రహించినది. (చూ 3 ౨౮౫. గ్రా.)

(6) "... నా, కు నభిమతఁబె నీకుఁ దగ నన్నతలంపున..." అని వావిళ్ల ప్రతిపా ఇట యతి తప్పినది. ఇది "నీపొందు నా కిష్టము కాదా ? తప్పక నమ్మతమే" అని మణికంధరునితోఁ గలభాషిణి వచించు సందర్భమున నున్నది. చంపకపాదము, కాఁబట్టి భావము చెడకుండ యతిని సవరించికొన్నతంజనగర ప్రతినుండి,

" నా, కనభిమతంబె నీకుఁ దగ నన్న...,, అని నూతన ప్రతి గ్రహించినది. (చూ ౪. ౧ ౮ గ్రా.)

(7, "జృంభితతనో)మ భావ వినఁబడె నంతన్,, (౫. ౫౭ మల్లా) మల్లాదివారిప్రతిలో పైచోట యతి పోయినది. ఇది కందపద్యపాద ము. ఇతరముద్రితములఁగూడ నీపాఠ మిట్లే యున్నది. ఏలూరిప్రతి యందిటః—

"జృంభితతదో)మ భావ చెవిఁ బడునంతన్" అని యున్నది. నూతన ముద్రిత మీపాఠమునే గ్రహించి యతి సవరించికొన్నది. (చూ ౫. ౫౭ గ్రా.)

(8, "అనఁగఁ దన్మాల మెట్టిదియో)యనఁగ, (౫. ౫౮. అని వావిళ్లసరస్వతిప్రతుల పాఠము.) దీని మల్లాది వారిప్రతి

"అనఁగఁ దన్మాల మొప్పారెనో యనఁగ,, (౫. ౬౪ మ. గ్రా) అని సవరించినది. ఈపాఠము తిరుపతి యేలూరిప్రతులందు న్నదే. దీనినే నూతన ప్రతియు గ్రహించినది. ఇది సీసఖండము,

9, "తెలిసన్పుడాలుకు త్రియపుఁజోఁట్లఁ బెంకఁగ నర్మసచివుతో సరస మాడు." గీ. ౧౧౩ వావి. అని వావిళ్ళవారిపాఠములు. ఇది సీసపద్యపాదము దీని రెండవభాగమున యతి చెడినది.

"పెం, చఁగ నర్మసచివుతో సరస మాడు," అని సరస్వతీ ప్రతి పాఠము. ఇట సవర్ణ్యము చేయుచో యతి సరిపడినది. మల్లాదివారిపాఠమును గూడ నిదే (చూ. గీ. ౧౨౧ పు) కొత్తప్రతియు పై పాఠమునే గ్రహించినది. (చూ. గీ. ౧౨౧ కొ.) ఇట్లు సవర్ణ్యము చేయకుండుట నీకావ్యమునఁ బలుతావులఁ గలదు.

10. "తె, య్యెల నడి యూఁపుచోఁ గువలయాధిపు పాటలు..." ౬. ౧౯ గీ. వావి. సరస్వతీపాఠములు స్వరమైత్రి లేక యున్నవి. ఇది యచ్చుతప్పు యనుకొన్నచో సరిపడును. చంపకవృత్తపాద మిది.

"తె, య్యెల నడి......కువలయాధిపు పాటలు" అని నూతనప్రతి సవరించుకొన్నది. మల్లాదివారిప్రతిగూడ నిట్లే యున్నది. (చూ. ౬. ౧౯౬ కొ. ప్రతి)

11. "గుర్జనగా శ్లేష్మగండ్లు పింపిలుల కుచ్చెల్......" (౬. ౨౦౨. మల్లా.) ఇట స్వరమైత్రి లేమి యతి చెడినది. ముద్రణ ప్రమాద మనిన ననవచ్చును. బయలు సరస్వతీప్రతులు "గుర్జనగా శ్లేష్మగండ్లు......కుచ్చిల్..." అని గ్రహించినవి ఇందును స్వరమైత్రి చెడినది. ఇది మత్తేభపాదము.

"గుర్జెరగా శ్లేష్మగండ్లు......కుచ్చిల్..." ౬. ౨౦౨. అని వావిళ్ళపాఠము. ఈపాఠమే నూతనప్రతి గ్రహించినది. (చూ. ౬. ౨౦౩ కొ.) ఇందు యతి సరిపడినది.

12. "అసదృశభూషణాన్వితవిలాసవిచిత్రిత నొప్పు..." పూర్వముద్రితములందును మల్లాదివారిప్రతియందును నీపద్యము యతి లేక యిట్లే యున్నది. ఇది చంపకపాదము. విలాసశబ్దమందలి యుప్పు విసువదగునది కాదు. కొందఱు దీనిని "ఋప్ యతి" యని యందురు గాని,

అది యొక్క "తలాడ"శబ్దమును గూర్చియే చెప్పరు. ఇటఁగొన్నిప్రాంత ప్రతులలో "అనవద్యశుభావహనాసితశిలావివిచిత్రత......" అనుపాఠ మున్నది. ఇట యతి సరిపడినది. అర్థపుష్టిమాత్రము లేదు. దీనికడ నేలూరిప్రతిలో,

"అనదురుభూషణాన్వితవిలాసవిచిత్రిత......"

అని యతి సరిపడినపాఠము లభ్యమైనది. దీనినే నూతనప్రతి గ్రహించినది. (చూ. ౭. ౧౦3 గ్రా.)

(13) "......పైనిడినయం, బరపుదండెలువోలె బాహులు దనర" ౭. ౧౪౪ మా. ప్ర. ఇది సీసము. దీనిఖండమున మల్లాదివారి ప్రతిలో. నీయతి లేనిపాఠ మున్నది. పీసు పేజీకిందఁ జత్తులో "అబ్బురపు వ ఫ. ఱ." అని యతితప్పనిపాఠము నుంచిరి. బహూరిప్రతియు నిట్లే గ్రహించినది,

"అ, బ్బురపుదండెలువోలె బాహులు దనర" అని వావిళ్ళసరస్వతీప్రతులపాఠము. ఇందు యతి సరిపడినది. నూతనముద్రణ మీపాఠమే గ్రహించినది (చూ. ౭. ౧౪౮ గ్రా.)

(14) "కోరి చంద్రుఁడు వడమట వ్రాలఁజొచ్చె" ౮. ౨3 అని బహూరువావిళ్ళప్రతులు. ఇది గీతపాదము. ఇందు యతిగాని ప్రాసయతిగాని లేదు. దీనికడ సరస్వతీప్రతి "కోరి చంద్రుఁడు పడమటఁ జేరఁ జొచ్చె" అని గ్రహించి ప్రాసయతిగా సవరించుకొన్నది.

"అంతకంత, కోలఁ జంద్రుండు వడమట వ్రాలఁజొచ్చె" ౮. ౨౪. అని యతితప్పనిపాఠ మేలూరిప్రతియం దున్నది. నూతనప్రతి యాపాఠమే గ్రహించినది. మల్లాదిప్రతియు నిట్లే యున్నది.

(15) "బిరుదావళులు వందిజనులు చదువ" ౮. 3౧. మా. ప్ర. మల్లాదివారియతిలేనిపాఠము గ్రహించిరి. మరియు పీఠికఁ జత్తులో "వందిజనులు వ. ఫ. బ" అని స్పష్టపాఠము నగ్రభాగాన నునిచి యతి తప్పినవానిని మూలమునఁ జేర్చిరి. మిగిలినముద్రితములందు "బిరు

దావళులు పంక్తివరులు చదువ" అని ప్రాసయతి గలపాఠ మున్నది. నూతనప్రతియు నీపాఠమునే గ్రహించినది (చూ. ప. ౩౧ గ్రం.)

(16) "బెదరుట లేక మైదువడి సేయక పారిరి..." ప. ౧౦౦. వా. ఈపాఠమున యతి పోయినది ఇది చంపకవృత్తపాదము. ముద్రితము లన్నిట నీపాఠ మిట్లే యున్నది.

"కన్, బెదరట లేక మైదువడి సేయక..." అని యేలూరిప్రతి పాఠము, ఇందు యతి సరిపడినది. నూతనప్రతియు నిద్దానినే గ్రహించినది. (చూ. ప. ౧౦౨. గ్రం.) మల్లాదివారిపాఠము నిదియే

(17) "అద్వైతపరుల కసాధ్య మగుచు" (ప. ౨౨౦ వావి.) పై రీతి యతిలేనిపాఠము వావిళ్లప్రతి గ్రహించినది. ఇది సీసపాదశకలము. "అద్వైతపరుల కప్రాప్య మగుచు" అని బయూరిసరస్వతీప్రతులు గ్రహించినవి. దీనినే నూతనప్రతి గ్రహించినది. (చూ. ప. ౨౨౬. గ్రం.) మల్లాదిప్రతియు నిట్లే యున్నది.

(18) "...స, హృత్పదళాఖ్యపద్మాబునందు. (ప. ౨౨౮. వావి) ముద్రితప్రతు లన్నిట నీరీతి యతితప్పినపాఠమే యున్నది.

"స, హృత్పదళాఖ్యపద్మాంతరమున" (ప ౨౨౬ మల్లా.) అని మల్లాదివారిపాఠము, ఇట యతి సరిపడినది.

"...స, హృత్పదళాబ్జమధ్యంబునందు" అని యేలూరిప్రతిపాఠము. ఈపాఠమును నిర్దుష్ట మగుటచే నూతనప్రతి దీనినే గ్రహించినది. (చూ. ప. ౨౩౪. గ్రం.)

"కేలఁ గలభాషిణిని విడకే చనంగ." ౩. ౧౩౨. గ్రం.

"కేలం గైదువు గీదు వేమియును లేకే యిమ్మెయి న్వత్తురే?" ౩. ౧౨౭. గ్రం,

ఈపై పాదములలో నియతిలం దొకచోట నవధారణార్థకస్వరము విరుగుచున్నది. రెండవకడ నఖండముగా నున్నది. ఇవి యఖండయతు లని కొందరిమతము కాని యవధారణార్థకస్వరముతోఁ గలసినట్లు

అఖండముగానే భావించి యఖండాక్షరముతో యతినిలుపుట భారతా దిప్రసిద్ధము.

"...దరికొని తెగఁ గాల్చునట్టివియు నగుఁ జుమ్మీ."

భార. ఉద్యో. ౨. ౧౯౬.

"ధర్మమిత్త్రం, కదనకర్మ మెల్ల మదిగాఁ దిగా మను నిశ్చయించి..." భార. విరా. ౧ ౧౭౯

కాఁగా నిట్టి వఖండయతి కుదుట కవకాశము లేదు. ఇట్టి చోట్ల నందమ్ముతో యతి నిలిపినవి ప్రాచీనులలో గానరావు. పూర్వకవులు దప్పకవి చెప్పి మారిన వానిలోఁ గూడ నిట్టివి గానరాలేదు కాఁబట్టి యిట్టివి ప్రామాదికములే యనఁదగును.

నన్నెచోడుని వర్ణనానైపుణి.

చిలుకూరి పాపయ్యశాస్త్రి.

సంస్కృతకవులు రసైకతంత్రులు. వారు తమకావ్యములలో కథాసూత్రము నితిహాసపురాణాగముల నుండి స్వీకరించియు రసానుగుణముగ నచటచటి యంశములను గొన్ని క్రొత్తగఁ గూర్చియు, నచటనున్నవానిఁ గొన్నిటిని విడిచియుఁ గావ్యమున నూతనవికాసమును జేకూర్తురు. వారి దృష్టి రసానుగుణమగు భావములు భావశైలి యున్నను పాత్రగుణముల చేకూర్చిగాని రచన సాగింతురు. తెలుఁగుకవులు వర్ణనాపరతంత్రులు. కథానుగతికముగ నష్టాదశవర్ణనలు తమప్రబంధములందు నిడువక పొదిగింతురు. అందును నన్నెచోడుఁడు మిక్కిలి ప్రాచీనుఁడే యైనచో నిట్టి వర్ణనల కాతఁడే శ్రీకారముచుట్టినవాఁ డనవచ్చును. అంతకుముందు వెలసిన పురాణానువాదములం దిట్టి వర్ణనలు లేనేలేవనుట మాత్రముగాదు. ఉన్నను ప్రాధాన్య మంతగ వహించియుండలేదు.

ఈప్రసంగమున మన మొక్కమాట యడుగవలసి యున్నది. అర్వాచీనప్రబంధకవుల కృతులన్నిటిలోను పురవర్ణనము సూర్యోదయ సూర్యాస్తమయవర్ణనములు, చంద్రోదయ చంద్రాస్తమయము విరహవర్ణనములు, మృగయావర్ణనము, నాయికానాయకుల పాదాదికేశాన్తవర్ణనము మున్నగునవి తప్పక చూపట్టుచుండును. ఈక్రమకవుల కృతులలో మాత్రము ఆవర్ణన లొకదానికంటె మఱియొకటి వేఱ్వేఱై చూపట్టకుండును. అట్టివేర్పాటునొనరించునవి ఆయాకవుల వాక్కు లుపయోగించిన భావసమష్టి తదనుగుణమగు భాషాపరిపుష్టియును.

ప్రబంధకవులు ప్రకృతిదృశ్యములఁ జిత్రించుటలో సిద్ధహస్తులే కాని ప్రకృతికాంత నలంకారభరితగా నొనర్చి కలకలలాడు నామె సౌభాగ్యము మనకన్నులకుఁ గాన్పింపఁజేయుదురు. అంతియకాని యామెనగ్న సౌందర్యమును ప్రదర్శించునలవాటు వారి కలవడలేదు. [illegible]

భారతీయసంస్కృతిలో సన్నివేశములను బరికించుటగాని, దానిని గొండంతగాఁ జేసి వర్ణించుటగాని నాఁటికి నేఁటి కవులకది గాన్పింపదు. సముచితాలంకారభరితమై నిగూఢమైన ప్రకృతిశోభను తాము కనులారఁగాంచి యానందించి, భావనానయనస్న్మమునఁ దాని నితరులకుఁ గాన్పింపఁజేసి సహృదయహృదయముల నానందింపఁ జేయుటయే భారతీయకవుల యాదర్శము.

ఇఁక యీ మనకవిరాజశిఖామణి యట్టి ప్రకృతివర్ణనము నెట్లు గావించియున్నాఁడో కొంచెము పరిశీలింతము. పార్వతి హిమవత్పర్వతమునఁ దపము పతిభ్రాంతితో సాగించుచుండ షడృతువులు క్రమముగఁ బ్రవేశించి వానివాని వికాసమును బ్రదర్శించినవఁట. ఆయాఋతువర్ణనా ప్రస్తావమునందలి యారంభపద్యము లన్నియు నించుమించుగ నొక్కతీరుగ నున్నవి. ఇది యీతని కవితాశిల్పమునం దొకవైలక్షణ్య మనవచ్చును.

మ. గతసంతాపము శీతలీకృతమహీకాంతాంగము... ...ర
మ్యతరంబై కుతలం బనం బరగె వర్షారంభ మత్యున్నతిన్.
కు. సం. ౬. ౨౫౧.

మ. దళితాంభోరుహపత్రపత్ర సుమహాకాళ్ళారసనాథంబు... అ
గ్గలమై పర్వె జగంబులం దురుశరత్కాలంబు రమ్యాకృతిన్.
కు. సం. ౬. ౨౬౯.

ఉ. శాంతదివాధినాథకరచండతరత్వము... దేశకాలంబుఁ బర్వె హే
మంతము సంతతోచితమారవికార మనం బ్రగమంబునన్.
కు. సం. ౬. ౬౮౩.

చ. పొలుపుగ నేచి చెల్వడరఁ బూచి పెసంగుగఁ గాచి... వచ్చె న
త్యలఘువసంత మూర్వర వసంతవిభూతి నిరంతరంబు గాన్.
కు. సం. ౬. ౨౮౯.

మ. ప్రగదూరుదావపావకము శోషితసింధుచయోదకంబు...
... ...కటునిదాఘము పర్వె భయంకరాకృతిన్.
కు. సం. ౬. ౨౯౧.

వర్షారంభము నీకవి కడుమనోజ్ఞముగఁ జిత్రించియున్నాఁడు. ఈ ప్రకరణమున ఋతుషట్కవర్ణనము సేయుచు నీఋతువును పెక్కుపద్యములలో వర్ణించియున్నాఁడు. నల్లని మేఘములు క్రమ్మి వానకాళులు ప్రేలాడ నవి, భూమి గ్రీష్మతాపాహతిచే బ్రద్దలుకాకుండ దైవముచే కట్టఁ బడిన తాపింఛమంటపమువలె నిలిచిల్ల, నామంటపము నిలుచుటకై యిన్ని పైపుల సమర్చిన కంబములో యున్నవని యుత్ప్రేక్షించినాఁడు.

గీ. ధర నిదాఘతాపాహతి నెఱియకుండ
విధి తమాలమంటపము గావించె నసఁగ
నొప్పు నీలాభ్రపటల, మచ్చప్పరమునఁ
గాళు లన నల్లదన వానకాళు లమరె.

కా. సం. ౬ ౨౧౬.

వర్షములు కురియ నారంభించి మనుమర్దనకటి భూమియం దెల్లెడల చిప్పగడ్డి యొలుముగాన నది, చలిగాలితోఁ గూడినమునుఁగులు మానురకొని వడఁకింత భూమి యను సాధ్వి ఆకుపచ్చని కంబళము కప్పి కొనెనో యన్నట్లు భావించినాఁడు. ఈకల్పనము ప్రకృతిచిత్రము నతి విచిత్రముగఁ గాన్పింపఁజేయుచు హృద్యతర మనుకొనఁదగియున్నది. చిప్పగడ్డి మొలచినచోట వానయుయుగుంవ భూమి యినుమంతయుఁ గాన రాకుండ నలుమూలల సాగాన నీరము కప్పిక మొంతయు నాచితిని వహించి యున్నది.

క. చలిగాడ్పుల మానురులమొయి
వలిగొని ధాత్రీపురంధి పచ్చని కం
బళిఁ గవిచికొన్నకరణిన్
బొలుపుగఁ జిప్పరుపు గప్పె భూతల మెల్లన్.

కా. సం ౬ ౨౧౭.

వానలయిందలివిని ఇంద్రగోపములు (ఆరుద్రపురుగులు) నలుగ డల వ్యాపించె నని వానవ [illegible]

పాదు లనుశత్రువులను ఖండింపఁగా వారిదేహములనుండి రాలునిరక్త బిందువులు జాతినో యనునట్లున్నవఁట.

క. కాంచన పీఠము మెఱుఁగను
దోరసిఁ బాంధులను రిపులఁ దునిమినఁ దద్దే
హారుణబిందువులు దొరఁగెనొ
ధారుణి నన నింద్రగోపతతి పెలసిల్లెన్.

కు. సం. ౬. ౭౫౮.

కవిరాజశిఖామణి కొల్వుకూటమునఁ దఱుచుగ నృత్తగీతవాద్యముల సమ్మేళనమునఁ గలుగు నానందమును స్వయముగ ననుభవించువాఁడు గావునఁ దనకావ్యమునఁ గూడఁ బలుతావుల నాట్యభంగిమలఁ గూర్చియున్నాఁడు.

వానకా రనురాజు కొల్వుండఁగా నచట నెమిళ్లు నటనలు పింఛాగ్రములనెత్తి భావము చిప్పిల నాఁడినవి. అట్టినాట్యమునకుఁ దమ కేకారవము లనంతగేయములైనవి. మేఘగర్జితములు త్రివిధమయిన వాద్యధ్వనులైనవి. ఇంద్రగోపములయు, పద్మములయు గడ్డిపరకలయుఁ గాంతులు గలిసినచోటులు పద్మరాగములు పచ్చలుఁ గూర్చిన రంగస్థలములై యొప్పినవి.

శా. అగ్రాకారఘనరాజమ్రోల నిజరాజానంతగేయాశ్రనా
దైకాతోద్యముఁ గూర్చి మ్రోయ సురగోపాంభోజరాగత్పణా
సీనోద్యద్ధృదశ్మకస్థల అనన్యప్రత్యేయురంగస్థలిం
గేకిపాత్రము లాడె భావముగ నుత్క్షిప్తాగ్రపింఛంబులై.

కు. సం. ౬. ౭౬౦.

ఈకవి వేశ్యలచేఁ బ్రదర్శించిన నాట్యభంగిమయుఁగూడ ప్రశంసితము.

మ. కళనాదంబులు మంజుగానములుగాఁ గాంచీలసత్కింకిణీ
కలనాదంబులు హృద్యవాద్యములుగాఁ గాంతోరుకోద్భూత

స్థలరంగమ్ములఁ గాముఁడన్నటులఁ దొడ్జ్రకూడ నాడింపఁగా
లలనాపాత్రము లాకి రొప్ప రతిలీలాలాస్యలోలాస్యలై.

కు. సం. ౮ ౧౮౦.

అట్టివర్షాసమయంబునందు దంభోవాసినియై గౌరి ఘోరతపంబు సేయునవసరంబున నంత మైనయామె యొడలపై గ్రొత్తనగు జలకణములు దగిలి యెక్కలి వన్నియాటి, యామెయుమాదేవి యాచరించుతపమునకు తోడము మెచ్చి దేవతలు నృత్యముల సేవల కుపిపించిన ట్లొప్పినవి.

క. అమర నటిజడలపై ను
త్తమరుచినవజలకణములు దగిలి యెడంగై
యమతపమున కెద మెచ్చి త
దమరుల నృత్యముల సేవ లలికిఁ భంగిన్.

కు. సం. ౬ ౭౬౬.

శరత్సంవత్సరమున శరత్కాల మగ్గలమై జగములఁ బర్వెను ఆశారదవేళ వికసించిన పద్మముల యుకలువలయుఁ గాంతులు, అవలకు జామునఁ బవ్వళించిన హరియాదు లత్కృముగను వర్షరాత్రులతుదివి మేలుకొని కన్నులు విప్పినారో యనున ట్లొప్పినవి. హరి యరవిందాక్షుఁడు, యిందిర యుత్పలాక్షియుఁ గాన నీయుత్ప్రేక్షయు నొప్పియున్నది.

క. జలశాయులైన హరిల
క్ష్ములు వర్షనిశావసానమున మేల్కొని క
న్నులు విచ్చి చూచినట్టులు
జలజోత్పలరుచులు వెలసె శారదవేళన్.

కు. సం. ౬. ౭౭౦.

ఉ. చారునిశీథినీవిమలసాంద్రసుధాకరకాంతి రోదసీ
పూరితమై దినంబుల నభోమణిదీప్తిఁ దలంక కిమ్మగాఁ
జేసె ఘనీభవించె ననఁ జెల్లెగ నెస్సరమేఘమండలం
జేయుచు కాశసంహతులు గ్రిక్కిఱిసె న్శరదాగమంబుగన్.

కు. సం. ౬. [illegible]

ఆశరత్కాలవేళ రాత్రులం దతిస్వచ్ఛమై దట్టమైనచంద్రకాంతి భూమ్యాకాశంబుల నిండినదై పగటి వెండలి దినమణిదీప్తిచే వ్యాపింపఁ జాలక పేరుగాఁ ఘనీభవించెనో యనునట్లు తెల్లని మేఘములు పొంగలు కట్టుగొని తెల్లుపుగాఁ గ్రిక్కిరిసిపోయె నని కవి యుత్ప్రేక్షించినాఁడు.

అంతియు గాక ఆవిరిసిన తామరపూవులతావి నాఘ్రాణించుటకు పండిన శాలిసస్యముల నొలఁగించినాఁడు

క. శరదాగమమున శోభా
కరముగఁ బైరువాలఁ బండి కలమప్రసవంబుల్
గరుసున నెఱుఁగఁ దామర
విరిపుప్పొడితావి కెఱఁగుపడఁ గనుఁ బోలెన్.

కు. సం. ౬. ౭౭౬.

ఈకల్పనను సరిపోలు కిరాతార్జునీయములోని యీక్రింది శ్లోకము.

శ్లో. అపారపృథుస్తంభభృతః పిశంగతాం
గతా విపాకేన ఫలస్య శాలయః
వికాసివప్రాంభసి గంధసూచితం
నమన్తి నిఘ్రాతుమివాసితోత్పలం.

సం. కిరా. ౪. ౨౬.

నన్నెచోడుఁడు కృత్యాదిని గవిస్తుతిలో భారవిని,

క. భారవియును వస్తుకవితను
భారవియును బరగి యుదయపర్వతశిఖరా
గ్రారోహణోగ్రకేలన
గారోహణవర్ణనల జనారాధకులై

కు. సం. ౧. ౨౦

అని పేర్కొని అర్జునుఁ డందుకొనుకార్వతము నెక్కువెట్టినవాని సందలి శరత్సమయవర్ణనము బాగు గొంతవఱకు ననుసరించినాఁడు. తిక్కింది పద్యమును కాంచుడి మా ర్పులతోఁ గూడినది యట్టిదే

ఉత్సాహ. అరుణశాలికణిశములఁ జిలుకాలి గఱచుకొనుచు నం
బరతలమున నోలి నెగసి పాఱు దిగ్విభూషణముం
బరయఁ జెలువ మెసఁగు శారదాగమమున నుత్సవో
త్కర విభూతిఁ దోరణములు గట్టినట్టు లందమై.

ఉ. సం ౬. ౭౭౭.

చిక్కులనెడి స్త్రీలు పందెములతోఁ దూలతూగఁదు నాశరత్సమయమున ఉత్సవములు పాటింపఁ దోరణములు కట్టినట్టుల చెలువ మెసఁగ చిలుకాలు నోట నెఱ్ఱనైన వరివెన్నులు గఱచుకొని యాకసమున బారులుగట్టి పఱుగెత్తినవి. కిరాతార్జునీయములో నీభంగి యున్నది

శ్లో. ముఖై రసౌ విద్రుమభఙ్గలోహితైః
శిఖాః పిశఙ్గీః కలమస్య బిభ్రతీ
శుకావలి ర్వ్యక్తశిరీషకోమలా
ధనుశ్శ్రియం గోత్రభిదోఽనుగచ్ఛతి.

సం. కిరా. ౪. ౩౬

వికసించిన దిరిసెనపువ్వువలె మృదువైన యాచిలుకాలి పగడపుఁ దునుకవలె నెఱ్ఱనైన ముఖములచే పచ్చనగు కలమాగ్రములఁ గఱచికొనుచు నాకసమున నింద్రధనుశ్శోభ ననుకరించుచున్నది. ఆచిలుకాలి సూఁతగఁ గొనియే మన నన్నెచోడుఁడు తోరణములఁ గట్టించినాఁడు.

శరత్కాలము తన కూఁతునకు భరింపరాని తాపము గలిగించుచుండుట గాంచి హిమభూధరాధిపతి శరదృతువుపై దండు వెడలెనో యనునట్లు మంచు తెల తెల్లెవల వ్యాపించెను.

క. శరదాగమంబు తనసుత
మిగుల పరితాపంబు సేయుచుండుట హిమనగ

ధరపతి గని వానిఁజేయిం
బఱిగొనియెనొ నాఁగఁ దుహినపటలము పర్వెన్.

కు. సం. ౬. ౭౮౦.

అట్టి హేమంతసమయమునఁ బద్మములన్నియు నఱఁగి పోయెను. పోఁగా గొలను విత్తనములకై తన యొక పుష్పమాత్రము దాఁచుకొనిన ట్లాదరమున దండి తప మాచరించుచున్న పార్వతి ముఖ మలరారెను. మఱియు మంచు వ్యాపించి పద్మములన్నియు వాఁడిపోఁగాఁ గొలనులో నీరొక్కపువ్వే నిల్చినది; దీనికిఁ గూడఁ జేటు వాటిల్లునేమో యను భయముచేఁ దుమ్మెదలన్నియు గుమిగూడి యడ్డు నిల్చెనోయనునట్లు లాయుమాదేవియాననముపై జడలగుంపు పెనవేసికొని యొప్పెను.

తే. తనరి హేమంత సమయమునఁ బద్మములడంగి
పోయెఁ బోవఁ గొలఁ నొక్కపువ్వు తనకు
విత్తుగా దాఁచుకొని యున్నవిధముఁ బోలె
శైలసుతవదనము తపోవనమున నొప్పె.

కు. సం. ౬. ౭౮౪.

చ. వనజము లెల్ల మంచుకొని వాడినచో నొకపువ్వు నిల్చినన్
గని యళులెల్లయు న్నప్పుడె కొనఁ దీనికి మప్పువచ్చునో
యనుచు తగ మీఁదఁ బిందుకొని యడ్డము నిల్చెనొ నాఁగ నంబుజా
ననము పయిం జటావలి పెనంగి నగాత్మజ కొప్పె నత్తఱిన్.

కు. సం. ౬. ౭౮౯.

ఇట్టిదుర్భరశీతోపేతంబగు హేమంతశిరంబులందు నిరంతరోదకవాసనిరాహారాది ఘోరతపోవృత్తిఁ బ్రవర్తించుచుండునంత— అని హేమంతముతోపాటు శిశిరము కూర్చినాఁడేగాని ప్రత్యేకముగ వర్ణించియుండలేదు. అటులనే శరత్కాలాంతరమున వసంతమును విపులముగ వర్ణించియుండుటచే నీప్రకరణమున నావసంతశోభ నంతగఁ
[illegible]

జ్యము నధిష్ఠించి కాలత్రయాబాధితుఁ డగుచుఁ బఱఁగినాఁడు. ప్రకరణాంతరమున నా ప్రసంగములఁ గాంచెదము.

అంతఁ బార్వతి వసంతానంతలతాంతసంతతి సంతసాక్రాంత పూర్వాంకకౌమారాదిక్రియలం బ్రకటించుచుండునంత నిదాఘము భయంకరాకృతితోఁ బర్వెను. ఆగ్రీష్మమునఁ దలఁచినఁ బెండము కందును. బలికిన నోరంతయుఁ బొక్కి పోవును. ఆకసమువైపు చూచినచో కన్నులు కమిలి పోవును. ఇట్టులా వేసవిని ప్రళయానలము రీతి నెండ గాచెను.

క. తలఁచినఁ బెండము కందును
 బలికిన నోరెల్లఁ బొక్కుఁ బ్రభ సూచిన క
 న్నులు కమరు నసఁగఁ బటుతర
 విలయానలభాతి నెండ వేసఁగిఁ గాచెన్.

శి. సం. ౬ ౭౯౨.

ఇట్టి తీవ్రమైనట్టి గ్రీష్మవాతాహతిచే నేమఁగలగలలు నగిలి క్రమముగ లోవలి మృత్కణములు చితికి మంగలములో వైచిన పేలాల రీతిని తూలిపడునట్లుగా బిట్టెండ గాసెను

గీ. ఉరునిదాఘవాతాహతిఁ గరఁగుతలము
 వ్రీస్సి లోఁగడి మృత్కణాల్ పఱువ వీసి
 మంగలములోని ప్రేలలభంగిఁ దూలి
 ప్రేలిపడఁ గాసెఁ బట్టెండ పిదపరించి.

శి. సం. ౬ ౭౯౩.

ఎండవలనిభయమువలన నీడలు చెట్లక్రింద దూరెనో, లేక యా వృక్షములు దప్పికచే పీడింపఁబడి తమనీడలు తామే త్రాగెనో, యనునట్లాగ్రీష్మ సమయమున మధ్యాహ్నవేళల నెండ చలింపకయుండ నీడలు కొద్ది పెద్ద చెట్లమొదళ్లయందే యణఁగియుండెను.

ఉ. ఆతపభీతి నీడలు రయంబున మ్రాఁకుల క్రిందు దూరెనో
 [illegible] దుపాడితములై తమనీడల దార త్రాగెనో

భాతి ననంగ నీడ లుఠత్పాదప మూలమునం దడంగఁ గ్రీ
ష్మాగతమధ్యవాసరభయంకరతం జరియింపక యుండు వెండియున్.

కు. సం. ౬. ౭౯౨.

క ఘనకరకరవహ్ని మఱుఁగున
సిగుమోము కడుం గెంపు కాంతి నెడ నయ్యిందీ
వరముఖి యగె గిరిజకుఁ
జ్వరశక్తి బగలు రేయి సేసెనో యనఁగాన్

కు. సం. ౬. ౮౦౧.

తీక్ష్ణమైన సూర్యకిరణకాంతిచే పార్వతి మొగమ్మును ఎఱ్ఱబడి కృశించి కాంతి నెడఁగా కన్నులనుగలుమము, పార్వతి దృఢతరతపశ్శక్తి చేఁ బగటిని రాత్రిగాఁ జేసెనోయనున ట్లొప్పెను.

ఈశ్వరునిఁ గాముకరవశుని జేయుటకై మదనుఁడు తం డెత్తువన్ని దు వసంతుని గూడివచ్చెను. అప్రకరణమున వసంతర్తు వర్ణము విరి విగఁ గావింపఁబడినది. వసంతోదయమునఁ బ్రాణిసామాన్యహృదయ ములకంటె కవిహృదయములు కందళించి యపూర్వకావ్యము నందును. వారలానందమయుల భావడోలికల నూయాలలూఁగి ప్రేక్షకులనైన మూఁ గలఁ జేయుదురు కవిరాజశేఖరుఁడగు నన్నెచోడనిమాట యెన్న నేల?

వసంతుఁ డీశ్వరుఁ డుండు తప మాచరించువనము సొత్తెంచినంతనే శిశిర విముక్తమగు దక్షిణదిక్పవనము బయలు దేఱెను. దాని రాక తపము శత్రువగు నుత్తరదిక్పతి స్త్రీతోఁ దనప్రియుఁడగు సూర్యుఁడు కవయఁ బోవుట గని దక్షిణదిగంగన డెందమున నోర్చుకొని వెచ్చని నిట్టూర్పు విడిచెనో యనునట్లుండెను.

క. తఱుచుగ నుత్తరదిశాం
గన నెనఁ బొందఁ గూడఁ బోవ గని సూర్యు దిశాం
గన నొచ్చి వెచ్చ నూర్చెనొ
యనఁ శిశిరవిముక్త దక్షిణానిల మెసఁగెన్.

కు. సం. ౮. ౪౮౨.

ఈకవి ప్రభు వగుటచే భావప్రకరణమున నైతము తన ప్రాభవము ప్రకాశింపఁజేసినాఁడు. మన్మథప్రభువు తుమ్మెదలు చిలుకలు కోకిలలు అను తన సేవకవర్గమునకు ప్రతిదినముగ వేతనము పోయ బైటఁబోసిన బంగారుప్రోగులో యనఁ బద్మము లందలి పూదదు.

క. భావజవిభుఁ డలిశుకపిక
సేవకతతి కొదవ దీఁ జీతము నేఁటం
గా వెలఁబోసిన పసిఁడుల
ప్రోవులునాఁ దమ్మి తెలమిఁ బూదె బెడంగై.

కు. సం. ౪.౪౪౮.

అవసంతసమయమునఁ గంకేళి పూచి తుమ్మెదలచే మూఁగఁబడిన పాంథవర్గమునకయి మన్మథుఁ డభిచారకృత్య కల్పితుండమధ్యమున దగిలి పొగలతో వైకొనయు నగ్నివోలె నొప్పెను. కంకేళిపూ లెట్లుఁ గను పడులు నల్లగను వ్యాపించు నాభిచారికాగ్నితోఁ బోలిక యేర్పడను.

గీ. పొలిచె మధువేళఁ గంకేళి పూచి భృంగ
పరివృతమ్మై మనోజుండు పాంథతతికి
నాభిచారంబు వేల్వ కుండాంతరమునఁ
దగిలి కామాగ్ని వాగలతో నొయ నర్లు.

కు. సం. ౪ ౪౫౦.

విరహుల హృదయములను శిథిలము చేసి మన్మథుఁడు రాత్రుల్య త్రితో నాయుధములు నూరఁ బెట్టె చేఁబూనెనో యనఁ [illegible] ఎట్టికర పీరము లొప్పెను. పూవు లెట్లు [illegible] నవి రక్తసిక్తాగ్రముల తెలను, వానికి వెనుక మన్మథుని యాయుధములు వెనుక పండెడి తెరక్కఁ బగిలి సందులచే గట్టి కల్పన చూపినాఁడు కవి.

క. విరహుల హృదయంబుల జ
ర్జరితంబులు చేసి మరుఁడు శరశస్త్రములా

సురవృత్తిఁ బెట్టి కట్టిన
కరణిం గర మొప్పె నవ్యకరవీరంబుల్.

కు. సం. ౮. ౮౯౧.

క. వనమున నళిగానము విని
వనదేవత కరము మెచ్చి వానికి నొసఁగం
జనఁ బైఁడికలపీఁడులు వ్ర
చ్చినగతి ధవళమునఁ బొల్చె తెలిమిఁ జెలువుగఁ బూచెన్.

కు. సం. ౮. ౮౯౨.

ఈవిధము తుమ్మెదపాటలు విని గుక్కిలి మెచ్చుకొని వనదేవత లాతుముల కొసఁగుటకై బంగారు గాజుల ప్రోఁగులఁ బోసినో యనునట్లు పొన్నలు చెన్నొందఁగఁ బూచినవి.

ఇంక నీచ్ఛత్రశాలలచే సూర్యుని కంటు పలు మణిమయహర్మ్యములను నిర్మించినాఁడు. సురపొన్నచెట్లపైఁ బ్రాకిన గురువిందతీఁగెలు పూవులతోఁగూడి పెరిగిన మన్మథునకు వసంతుఁడను విలాసి తయారు చేసిన మాత్యముల పంజరములవోలె సందముగ విలసిల్లినవి. సురపొన్నలు పండినవలెను, వానిపై పెనఁగొనిన గురువిందతీఁగలు జాలరుల వలెను, తెల్లని పూవులు ముత్యములవలెను శోభిల్లినవి.

క. సురపొన్నలపైఁ బ్రాకిన
గురువిందలు ననలఁ బెనఁగి కొమరారె రతీ
శ్వరునకు వసంతుఁ డనునో
కరి చేసిన ముత్తియములయందిరిపోలెన్.

కు. సం. ౮. ౮౯౩.

ఆమని నామమును చాటినంతనే అళులతోపాటు కోకిలములు వానితోపాటు కవికోకిలములు మధురగానాలాపము లొనరించుచు.

చ. మొగడలు వజ్రముల్ పరులు ముత్తెము లింపగు సన్నఁగెంపులేఁ
జిగురులు పద్మరాగములు చిల్కలు వైడూర్యములు తుమ్మెదల్

నగరిపురీలజాలములు నాఁ దనరారె వసంతవల్లభుం
డనువలరాజు పంచమణిహర్మ్యములో యనఁ జూతభూజములే.

ఉ. సం. ౪ ౪౧౬.

చూతవృక్షములు సీమ వలరాజు వసించుటకు నిర్మింపఁబడిన యాయిదువిధములగు మణులచే ఖచితమైన మేడలవలెనె నొప్పారఁజేసి నాఁడు. మొగ్గలు వజ్రములు, పూవులు, ముక్త్యములు, ఇంపైన యెఱ్ఱని లేఁతచిగుళ్లు పద్మరాగమణులు, చిలుకలు పచ్చలు, తుమ్మెద లింద్రనీలమణులు. ఇట్లు వసంతవల్లభుఁడైన వలరాజు నివసించు నర్హమగు మణిఖచితహర్మ్య మేర్పడినది.

మఱియు నిమ్మామిడి యొక్కటిచే మన్మథునకు నయిదువిధములయిన యస్త్రములు సంపాదించి చేకూర్చినది. అంకురములు చిగుళ్ళు మొగ్గలు పూవులు ఫలములు క్రమముగా ఉన్మాదన మదన మోహన సంతాపన వశీకరము లనఁ దనరారిన యస్త్రములైనవి.

క. తనరు నున్మాదన మదన మో
హనసంతాపనవశీకరాస్త్రములన హ
జ్జనునకు సంకురపల్లవ
ఘనకోరకపుష్పఫలనికర మామ్రములన్.

ఉ. సం. ౪ ౪౧౬.

ఈసహకార భూరుహచక్రవర్తియే యొకపరి శంభుమూర్తిదాల్చి యాకాశమున విలసిల్లి మనోజుని దరిపడి మోసగిల్లఁజేసినాఁడు. మఱియు నీసహకారమే వసంతసంగతిఁ గాంచి లతాంగియై యొప్పి, పూవులను మందహాసములతో, మత్తిల్లు తుమ్మెదలమధురగానమును తీయనిపాటలతో, రాచిల్కలపల్కులను ముద్దుమాటలతో, చిన్నగుత్తులవరాగమును రాగములతో, కోకిల కుహూకార మనుమధుర నాదముతో, నెమలి పింఛములను కేశజాలముతో, రాలిన పండుటాకులను మెలఁ గాలితో నొప్పి చూడఁదగిన విలాసముఁ దాల్చెను.

ఈ విలాసవతి యిట్టి నూతనాలంకారములతో భూషించి ప్రదర్శింపఁజేసిన కవివతంసుని ప్రతిభ సుశ్లాఘ్యము. ఇట్టి వసంతము కవివతంసుల కావ్యములందెక్కడఁ గానరాదు.

చ. అలరుల మందహాసమున సన్నుతషట్పదమంజుగీతి రా
చిలుకలముద్దుమాటలను జెందలిరాకులరాగలీలఁ గో
కిలనినదంబులన్ బరిహాసకేళికంబున మూర్తవర్ణమే
ఖల నభిరామమయ్యె సహకారలతాంగి మధుప్రసంగతిన్.

కు. సం. ౪. ౪౧౮.

ఇంతియ గాక యీ సహకారము వసంతసంగతిని వలరాజునకుఁ బోలి యొప్పెను. చిగురుగొడుగుతోఁ పుష్పబాణములతో, బలిసిన కోకిలలు చిలుకలు తుమ్మెదలు అను పరివారముతోఁ గూడ నట్టి సామ్యమేర్పడినది.

క. తలిరాకుఁ బూవుటమ్ముల
బలిసిన పికకీరభృంగపరివారముతో
వలరాజుఁ బోలి మామిడి
పులకితగతి నుతవసంతసంగతి నొప్పెన్.

కు. సం. ౪. ౪౧౮.

ఇఁక మలయపవనము తుమ్మెదలు చిలుకలు కోవిలలు గావించిన విలాసములు విహారములు కడు హృద్యములు. ఆప్రకరణమునందలి శైలి హృద్యతరము. భావము లన్నియుఁ గడు మధురములు. విస్తరభీతిచే వదలినాఁడ.

కాని యీ మధుసమాగమున పోటుచు, ప్రమోదరసమునఁ గ్రాలుచు వనమును పాలనసేయు బాలికలు నవనవలాడుచు తీఁగయుయ్యెలల నూఁగుచు క్రొత్తక్రొత్తపోకడల రాగాలాపములు చేసిరి. వారి పాటలతోఁ గలిసి పాడిన మధురగానము గావుననే నన్నెచోడుని వసంతము ప్రాక్తనమైనను నూతన మనిపించుకపోదు.

క. సోలుచు సమ్మదరసమునఁ
  గ్రాలుచు వనపాలబాలికలు నవలతికాం
  దోళికల నెక్కి నలువుచు
  నాలతు లొగిఁజేసి పాడి రభినవలీలన్.

ఈ. సం. ౪. ౪౬౮.

ఇంకను నీరీతిగ భావభరితములగు వర్ణన లెన్నియో కావించి యున్నాఁడు. ప్రసంగాంతరమున వాని నరసెదము గాక.

నిరంతరపంచాక్షరీమంత్రజపధురంధరుండును, వర్ణజలాహారుండును, నగుచు ననేకవత్సరంబులు నలుపుచున్నయెడ, జాజ్వల్యమాన భక్తవాత్సల్యసమీరప్రేరితుండును, వినిద్రరుద్రగణదేవజయావధారణ ...భయదగర్జానాదంబునఁ, నపారకృపారసోత్కర్షవర్షంబును గలిగి మించినమహేశ్వరధారాధరంబు చనుదెంచి, యజమనోరథంబునను నంకురంబు లెగయ సన్నిధి సేసిన గని పెన్నిధిఁ గన్నపేదచందంబున మిన్నందుచు నప్పద్మభవకుమారుండు విరచితదీయచరణసమస్కారుండై, ౧౬౩

క. భవదంఘ్రులు భజియింతును
భవభయభరభంజనప్రభావాస్పద
...వరశతభాసమానా
భవనిలధరగర్భ భాగ ఫాలాక్ష శివా! ౧౬౪

క. జయ [1]జనకిసకిలలక్షణ
జయ జననవినాశదూర జగదేకనిధీ
జయ జటిరమాకవిహారీ
జయ జంగమతత్త్వరూప జలజాక్షనుతా! ౧౬౫

క. నాయందుఁ బ్రసన్నుఁడవగు
మాయాతిదమత్తోడ మంగళాయతనగుణ
ప్రాయచరిత విశ్వంభర
నీయడుగులు భక్తిఁ గొలిచి నేఁడును నిన్నున్. ౧౬౬

గీ. అని నుతించుచున్నయాదక్షుఁ గని శివుం
డలఘుకరుణ మించి యాదరించి
మెట్టిదేని యడుగు మిచ్చెద మెచ్చుద
[2]లంబు నీకు నభిమతంబు గాను. ౧౬౭

వ. అనిన విని యతం డధికప్రమోదంబునఁ గ్రమ్మఱఁ బ్రణామంబు సల్పి మోడ్పుఁగేలు ఫాలపట్టికం గదియించి, దేవా! భావనాతీతుండగు

1. జనకలలక్ష్మణ. 2 యంగ.

నిన్ను దర్శించినప్పుడ నా ప్రార్థించినయర్థంబులు కృతార్థంబయ్యె నని
నిర్ణయించితి. తద్భంగి యవధరింపుము. ౧౬౮

క. సతి యనఁగ సన్మతాత్మజ
యతిశయగుణయావభావపావనవశతా
వతి గల దాసతి శోభన
గతి మీ కర్పించుబుద్ధి గనఁగితిని శివా! ౧౬౯

క. మాత్రార్థన మీయర్థము
సత్ప్రతిభాయత్త భక్తజనరక్షా క
శ్వత్రాభవ యీశ్వర యే
తత్ప్రకటవరంబు నాకు దయసేయఁ దగున్. ౧౭౦

ఉ. నావిని యవ్విభుండు వదనంబునఁ గొంచెపునవ్వు దేఁగా
నావనజాసనాత్మజుని కానతియిచ్చె సితాంతమంగళ
శ్రీ విలసిల్ల నీతనయఁ జిత్తమునం జగురొత్తు వేడ్కతో
నే వరియించెదన్ భవదభీప్సితసిద్ధి ఘటించునట్లుగన్. ౧౭౧

వ. అదియాసతిశ్రేష్ఠుంబున సమాహార్పంబకియెను; నారదిల్లు మనుచుం బలికి యాతని వీడ్కొల్పి, తానును మరలి, రజతాచలంబున కరిగి, తగువారిచేతం బెండ్లిదినంబు దక్షున కెఱింగించి పుచ్చి, సముచితంబుగా సమాల్యగంధమాల్య ప్రముఖద్రవ్యదివ్యపుష్పంబుల వలన నలంకారం బలవరించి, సర్వసంయమిసురసర్వసహితుఁ డగుచుఁ దక్షిణాయంబునఁ జనుదెంచి నయ్యంబుజభవవాక్యంబున నుభయపార్శ్వంబుల విష్ణుదరుద్రగణసహితుం డగుచు నిరంతరసేవాహేవాకరతవరసన్నకాలరుద్రదేవుండు ముందటనుం గలసి కొలువ, భారతిందిరాచండిక లప్సరసస్త్రీలుం దారుతుఁ బిఱుంద నిలిచి కల్యాణగీతంబులతోడ మంగళార్తులవాతంబు లప్పటప్పటికి శేఖరస్థలంబున నలుకఁ, దుంబురునారదప్రముఖ జయవర్ధననాదంబుబుఁ ద్రిదశమృదంగకాహాళపురస్సరానవద్యధ్వని నాదంబులఁ గలసి యొక్కుమ్మడిఁ

పదిదిక్కులం జెప్పదుకొలుక, మంచిదా మహూర్తంబునం గదలి యగ్ని
భవంతు పద్మసంభవాశ్రమంబు గదిసిన, బహుమానంబుగా నత
ర్కుని పూజించి, తయ్యెన నివాసంబున కేగి, శాస్త్రమార్గంబున
నగ్న్యపద్వజధురర్యాదులు సమర్పించి, యాతకమున్న సిరియింటి
లోపలం బట్టు తెరమాటున మంగళశృంగారగతిం జెలంగుచున్న సతి
చేరువకుం జనియె; నాసమయంబున, ౧౭౨

గీ. లగ్నవేళ యైన లలితమై భవనోద్య
దమరవాద్యవాద్యతతులు మ్రోయ
నడుమ నున్నవారి సడలించి దవ్వరల్
దిగిచి రింపు మతుల దీటుకొనఁగ. ౧౭౩

క. తెర వాయఁ దడవ సిగ్గరి
వెర చాయకలోచనములు వెలయఁగఁ బ్రేమం
జిరుదారఁ గోలఁ దోడఁగను
హరుఁ డాదరణీయభావహావస్థుఁ డనన్. ౧౭౪

చ. హరుఁ డటమున్న మంగళమయంబగు నూతనసూత్ర మాదర
స్ఫురణ దృఢంబుగా ముడిచె సుందరి యంతఁ దదీయహావభా
వరసభరాధిపీఠికల వారక నేడ్క నిజాక్షిమీనముల్
గెరలఁచుఁ బ్రఫుల్లమం బులకరించుచుఁ బెంపున నోలలాడుచున్. ౧౭౫

వ. తదనంతరంబ యథోచితప్రకారంబునఁ బాణిగ్రహణవిధానంబు నడిపి
హోమంబు నిర్వర్తించు నవ్వేళ డోజ యగుచున్న కమలాననకుం దు
సతీదర్శనలాలసుండగు మానసంబున హోమాగ్నిలోపలం బడ్డ
సమిధలం బెట్టి ప్రకాశమంపుధూమంబు గల్పించి నిజచరితంబు శివున
కెఱుకపడకుండఁ గ్రిందుచూపుల నవ్విశ్వమాత వీక్షించునట్టియెడ.

ఉ. తన్నదిరాక్షివిభ్రమము దర్శన కన్నులఁ గ్రోలఁ జొచ్చెఁ బ్రే
మ వాగునేత భీతదగి మానస మాకలమయ్యె నాటు గ

త్న స్నాను లోకంబు లయి నూల్కొనమిం బహిరంతరంబులం
దన్మరచెం గరం బజుఁడు దండడి వేష్టలు సాదడించఁగన్. ౧౭౬

క. అతఁడావళిత నాజల
జాతభవున కొదవ నంత సాంద్రాశ్రులనన్
కేతఃకతనము లజ్జా
శాతరభావమున గజమ ఖంబులు ప్రాలన్. ౧౭౭

వ. ఇట్లు హరి భక్తపరత్వం దనరుచు బ్రహ్మ యాత్మ్యము తప్పు నప్పుడు
నప్పరమ రహస్య సంగతి యంబునందలఁ గని యా మహా ముక్తిం
బడించియు దలంచి గానదేవమంబు సేయుటయు, నది యమోఘం
బుగాపునఁ దదీయ నావేశంబువలన బహుదివ్య సంఖ్యానులు, సం
గీత పఠనాదేవతలు నగు నాటకలాస్యములు నహాజనందకమందలు
గ్రమ్మఱగ చర్చిపెంగ జటారకాంతులు నాట్యంబులతోడ సద్భవించి,
తత్కరమర్దవేదనల కోర్వక, యభ్రకుటించి బ్రహ్మణ్య శరణ్యం
బనుచు మొఱవెట్టె నమ్మహారవంబులు జగదంతరాళ మునకు నంబును
చెవ్రుదుమలచె; నాసమయంబున, ౧౭౮

గీ. కొంగుముడిచికొనుచుఁ గొఱలినలజ్జయు
సాధ్వసంబు మానసంబులోన
ముడివడంగ నజుఁడు వెడలె నానభ వార
లాత్మలందు విస్మయంబు నంద ౧౭౯

ఉ. అప్పుడు కాలరుద్రుఁడు మహారథసార్థగలీలఁ గన్నుల
న్నిప్పులు రాలుచుండ నతిభీషణశూలముఁ గేలఁ ద్రిప్పుచున్
విప్పగుపాదఘట్టనల విశ్వధరాస్థలము జలింపఁగా
నప్పరమేష్ఠి వెన్నగిలె నాగ్రహజాగ్రదుదగ్రభావుఁడై. ౧౮౦

మ. హరుఁ డాచందము నాత్మలోఁ గని తదీయంబైన సంరంభమున్
గరుణాసంగతబుద్ధి మాన్చి త్రిలోకస్రష్ట నాభారతీ

శ్వరు రావించిన వచ్చి యాతఁడును సజ్జాతప్రభూతప్రభా
స్ఫురణం బాఁ బ్రవహించుతత్పదములం బూజించె జూటాగ్రనిన్.

వ. తదనంతరంబు. ౧౮౨

క. అభయము శాశ్వత యీశ్వర
యభయము దివ్యప్రభావ యవ్యయ యభవా
యభయము సర్వజ్ఞ ! భవా !
యభయం బవినాశ యీశ యాశ్రితవరదా ! ౧౮౩

చ. అతిచపలస్వభావమున నాంగికవాచికభావికోగ్రదు
ష్కృతిమయుఁడైనవాఁడ ననుఁ జేయుము శుద్ధునిఁగాఁగ లోకగ
ర్హితుఁ దగుబంటుఁ గాచుటయు నెందుఁ గృపాభరతాక కల్ల ల
క్ష్వగుణులుగాఁ గాని మఱియెవ్వరుఁ గావరు విశ్వనాయకా ! ౧౮౪

క. ఏనపు దవజ్ఞఁ జేసితి
మానసమున నంతవట్టు మఱువుము నీవే
గాని మఱి దిక్కు నాకుం
గానఁగ లే నెందు నిజముగాఁగ మహేశా ! ౧౮౫

వ. అనుచు బహుభంగుల సంస్తుతియించుచున్న యన్నలినాసనుతోడ నోడకు మని యతని శుద్ధుంజేయుటకు గంగాముఖ్యపుణ్యతీర్థభరితంబును, వసుంధరాంగకలితంబును నగు నొక్కకమండలంబుఁ గృపచేసి, యతిఘుసమ్మదవిలాసుంగా నలవరించి, యశేషంబుగా రమణీయవేషంబు దీర్చి, యభినవవాభినయకళస్యంబులగు నప్సరోలాస్యంబు లాదరించి, యిట్లు నిజవివాహోత్సవంబునఁ ద్రిభువనంబులకుఁ బరితోషం బాచరించి, యుల్లసితవిలాసవతియగు సతిఁ గరాంగుళి నలవరించి సర్వరత్నాభిరామ దివ్యవిమానాధిరోహణం బాచరించి, వల్లభాసంగవల్లవితకటాక్షనిరీక్షణశోభాయమానవిభ్రమంబుండును, సురాంగనాకరచామీకరసమీరణదోధూయమానకుంతలంబుండును, విశ్వావసు తుంబుర నారద ప్రభృతిగంధర్వగీతప్రబంధజేగీయ

మహాప్రభావుండును, నసాధారణశుభగోదీక్షామానమాఖనరోజం
దును నైన యతఁడు గదలి, బ్రహ్మవిష్ణుపురందరాదులు దన్నుఁ గొలువ
ప్రాదులును దన వెనుక నెలకొని కొలిచి నడువఁ గైలాసనగరము
నకు విజయంచేసి, కంచుకిగణంబులం బిలిచి. యన్నగజాదేవి నంతః
పురంబునకుఁ దోడ్కొనిపోవం బనిచియును ననంతరసమయంబున,

గీ. శివశక్త్రకుమారగణములు నేవింప
మానుఁడు ప్రమథులతోడ మఖావాధ
జలజగర్భపూర్వసకలనిర్జరము నీ
శ్వరుల వీడుకొలిపెఁ జారునగణి. ౧౮౭

గీ. వీడుకొలిపి తాను విభుఁ డంత రాచవ
దనముననుండు నరుహావిలాసహితుఁ
డగుచు నరిగి యందు [1]నలరారుచు చిత్రవి
హారలీలతోడ నలరుచుండె. ౧౮౮

క. నతి యిట్లు శివుఁడు ప్రభవుఁడు
నతిఁ జేసినయట్టిలీల సుక్రమదరసా
న్వితఁ జదివిన వినిన జను
లతిశయకల్యాణలబ్ధి నందుదు రెపుడున్. ౧౮౯

నాల్గవలీల.

గీ. వినుఁడు సముచితముగ వివరింతు నిటమీఁద
నభవుఁ డవధరించినట్టిలీల
యది గణేశ్వరోద్భవాహ్వయముగఁ జాల
నలరుచుండు విబుధు లభినుతింప. ౧౯౦

వ. శివుఁ డంతఃపురమున నుండుసమయంబున. ౧౯౧

సీ. ఆత్మతేజంబుల నభిరామసంపద
కర మీన నమరాబ్ధి కుటిలకోట్ల

యాకాశతలమున ననయంబుఁ దిరుగుట
 నలఁ పూని యించుక నిలువనొల్ల
వాంఛ ప్రతీచిపై వావిరిఁ బుట్టినఁ
 జెలఁగి తత్సంగతి చేయనొల్ల
తిమిరారిగానఁ దదీయాగమాశంక
 దొలఁచిన వెనఁ గ్రుంకఁ ద్రోవనొల్ల
గీ. యఖిలతనురాజి యపరాహ్ణ మాఁచికొనిన
 నోర్వఁజాలమి భృగుపాత మందనొల్ల
 నాఁగ మందాయమానమండలముతోడ
 నస్తగిరిమస్తకముమీఁది కరిగె నినుఁడు. ౧౯౨
చ. మఱిఁ దలకోకదంపతులమర్మములన్ వ్యదళించి పాంథశీ
 కరముగ నత్తిఁబట్టినఁ బ్రకాశము నొందెను నన్నలీల ని
 ర్భరరుధిరాభిషేకపరిభాసితచక్రము వోలె నత్తటి
 న్వరుణునిదిక్కునందు దిననాయకమండల మొప్పె శోణమై. ౧౯౩
క. సుసుఁబసిఁడిగుండుకేల
 న్నసువిఁడివిటకాఁడు మింట నార్జితమార్గం
 బునఁనిగిడిపెట్టుపడి జవ
 మునఁ దూలెడునట్లు ప్రొద్దు పాటునఁ గ్రుంకెన్. ౧౯౪
సీ. అలఘుకాలకృపాణహతి మఱుదినమహి
 మమమేనిశోణితోచ్ఛ్రయ మనంగ
యామినీభామికి నరుదార మంగలి
 తెలఁగార నునుదోఁపు తెలియనంగ
పాంథుల నేఁప నుద్భటలీలఁ దోఁచిన
 మదనప్రతాపాగ్నిమంట యనఁగ
[1] ... ...
 ... ...

1. ప్రాఁతప్రతిలో నిటు నొక్కపాదము గానరాదు.

గీ. ధరణిహయఖురాగ్ర దళనోద్ధితాస్తాద్రి
భాగచాయధాతుపటల మనఁగ
పరగి కెంపుచాయ పడమటిదిక్కున
వెలసె సాంధ్యరాగవిభవ మపుడు. ౧౯౫

క. ఇనుఁ డపు డురురుచి విధివశ
మునఁబోయిన యట్టిపిదపఁ బో నంగనకుం
జనుటయు తగ వని సంధ్యాం
గన యూరురుచి యనుకరించె ఘనరాగమునన్. ౧౯౬

సీ. విరహుల మర్మము ల్వివిదళింపఁ గరసాన
వెఱచిన మరునస్త్రగుళికశ్రేణియనఁగ
రాజు రాఁగలఁ డని రజని ముంగిట నిడ్డ
ముత్యాలసున్నముగ్గు మొగడ లనఁగ
దినకరముక్తమై యిలఁ బడు నభ మని
నలువ దాఁచిన వెండిమొలక లనఁగ
కాలభైరవయోగి కంఠకీలితములై
మనరారు నవశంఖమణు లనఁగ
దివిజనదిలోనఁ దిరిగెడు దిగ్గజముల
త్రుంచివైఁచిన తెల్లనితొగ లనఁగ
తారరుచి మింట నంతటఁ దార యగుచుఁ
గరముఁ జెలువొందుచుక్కలు కలయఁబొడిచె. ౧౯౭

క. తారాన్నశేమజగ్రిన
నారభటీసరణి వచ్చినట్టికరణిఁ జె
న్నారెం దమ్ముల మండ
కారము లగునంధకారకాకోఘంబుల్. ౧౯౮

గీ. శీతకరుఁ డపుడు చీకటి మీఁదరాఁ

పూర్వశిఖరిఁ గళలఁ బొల్చి షోడశకళా
సమితిఁ దొడఁగె నీరజారి సేయు. ౧౯౯

సీ. నీఁ పరాయారుహస్వగమధ్యమదిశా
పతిరత్నమయపానపాత్ర మనఁగ
ప్రాగన భితిలకసమ్మోహితకపాలము దిశా
రమణిభావ్యద్యక్త్రికమల మనఁగ
మాదుకమంద్రాభిశోభితం బగుదిశాం
గనకుంకుమారుణస్తన మనంగ
హరినీలమణికందుకాంచితం బగుదిశా
యువతిపాణికలపల్లవ మనంగ

గీ. పూర్వశిఖరిఁ దోఁచెఁ బాండుపాండు గందు దో
రంపుఁగెంపు నాను సొంపు మిగుల
విలసమ్మదోక్తి విశ్వంభరామోద
మండలంబు చంద్రమండలంబు ౨౦౦

క. చంద్రుని తన(మ)దనకళలన్
రజనిముఖము దగిలి చుంబనము సేయుచు నా
ద్విజరాజు రాగవశమున
[1]జకరములు జాపి కట్టె సెటి నంబరమున్. ౨౦౧

సీ. మొనమొగ్గరంబున మొనయుచీకట్లను
[1]కట్టిబట్టి బట్టి మల్లాడియాడి
దండగాలుగనుండి తమి చీకట్లను
గ్రొవ్వుఁదా(నొవ్వఁ)గొట్టిగొట్టి
[2](వెనమీఱి) కళవున వెలయుచీకట్లత్రు
ళ్లడంగించిత్రుంచి తూటాడియాడి

1. నోఁబట్టమిట్టి.
2. కళవుర వెలయుచీకట్ల తుత్రుళ్లణఁగించి
వెసఁగూల్చి త్రుంచి తూటాడి యాడి.

గమిగూడి కొన్ని హింగఁ గరియచీకట్లరా
కటు మించి చించిచెండాడియాడి

గీ. యిట్లు దళకది కొల్లచీకట్లమదము
నడఁగ నడఁచి దోశీతాంశుగలాడియాడి
తమరకంబుగ భువన మంతయును నిండఁ
గుముదనాయకజయోన్నయుణ్యకెలఁ నడచెఁ ౨౦౨

క. అ త్తిశిశిధవళవిభా
యత్తభవ మెఱుఁగ్ బ్రాఁకె నంబరము గడుం
గ్రొత్తయగు సంభ్రమమున వి
యత్తటినికి నరకరాజహంసము తోఁచెన్. ౨౦౩

సీ. కలుచని వెన్నెలపాలు దాహముఁ గొని
నందడిఁ గడుపారఁ ద్రాగునదియు
మొత్తని వెన్నెలమీఁగడ సుడిగొని
యాఁకలి మానఁ బెల్లాసునదియు
చిక్కని వెన్నెలజున్ను చెంచుకొని
నాఁకలి దీఱఁగా నములునదియు
గరఁగు వెన్నెలఁ గలవెన్నఁ గని కని
మ్రింగిన వేడ్క ను మెసఁగునదియుఁ
గలఁగఁ బాఱినవెన్నెలకాసఁ దివురుట
నట్టు లె త్తక కలుమూలు జట్టునదియు
నగుచు నంతంతకును బ్రియము పెగ్గగింప
నల్లచోటఁ జకోరముల్ ద్రుళ్లఁ దొణఁగె ౨౦౪

క. వెన్నెల యమృతాంబుధిగా
వన్నెలగాఁ గుండ తుంత నాయహినాథుం

దన్నువ నల్లాంఛన మది
వెన్నునకుం బాటి యగుచు విలసిల్లె నృపా! ౨౦౫

వ. ఇట్లు చంద్రుం డలఘుప్రభాభాసమాన విభవ నిస్తంద్రుం డగుచుండ, చంద్రికాసారంబు సారంబుగాఁ బ్రబలి యొప్పారుచు, తక్కరియ శుంబోలె వెలివసలు చూపుచు, మొలకచదుఁగవయునుంబోలె నిట్టలుద్రోచుచు, వితిగిన దళంబులుంబోలె ఁ ఒతియుం బాటుచు, తక్కెరకాలునుంబోలెఁ జధిక నొంచుచు, నిధిగన్న పేదయునుంబోలె గగనంబు ముట్టుచు, మఱియు బహుళంబుగాఁ జెలంగుచుండి, మిక్కిలి తెల్లంగలిగి వచ్చుచుం బోవుచుంతయు, రాకపోకల కుఱికి రాజుదాఁపున వృద్ధిపొందుచుండియు నేవంకనైనను బట్టుసాళక నంతసంబునం బరగి తమ్ములసిరి కోపుచుండియు, దిగ్వలయనముల్లాసంబు జరిపి బహులంబెఱసి వెలుఁగుచుండియు, రాత్రిగాని తెఱి నూవ వెలఁది యొల్లజనులకుఁ బ్రియంబు సేయుచుండియు, మిత్రునిఁ బాడఁగని యప్పా డప్రసన్నత వదలి యవ్విధంబు గాక చక్రవాకంబులతోఁ గైరవాసీకంబులు విప్పచు, చంద్రకాంతంబులతోన కాముక స్వాంతంబులు కరఁగను, చకోరంబులతోన సాగరపూరం బుబ్బను, తిమిరకదంబంబులతో సురతవిడంబంబులు వెడలను, తస్కరాటోపంబులతోన విరహిమనస్తాపంబులు గములను, జారస్తోమంబులతోన విటపటీ ప్రేమంబు పెరుగను, మఱియు మదనశృంగార మంత్రంబులకు వెన్నిద్రము ద్రావెలిసె, పంచమవాద్యశుంభత్ప్రిణాద మత్తగిజయంగణసీమ నగలించె; పూర్వది క్కరుణదీప్తప్రవాళపల్లవోల్లాసనంపదఁ బరిఢవించె. ౨౦౬.

చ. సనకసనందనాదు లగుసన్మును లుల్లములం బ్రసన్నతా
ఘనత దలిర్ప శంకరునగారము నందర నిల్చి భక్తితో
సనఘువిఖ్యాతకాలపతనార్చనవార్ధిగభీరపద్ధతిన్
మనమున నింపుసేయువచనంబులఁ బ్రస్తుతి చేసి రాత్రిపన్. ౨౦౭

గీ. అతులమూర్తిలీల నామ్నాయములఁ బ్రణ
వాదు లగుచు నభ్ర దర్శితోడఁ
బొగడ నంబికానాథుని భూతభావి
యాభిధానగుణమహత్త్వములను. ౧౦౮

గీ. ఇపుడు విచ్చేయు నీసు ప్రాణేశుఁ డనుచు
బోనఁగ రవిరాక మెఱఁగింపఁ బోయినట్టి
దూతికయుఁబోలె నత్తఱిఁ దొగలనుండి
కలఁక నళిరాజి పద్మినిఁ గదిసియుప్పె. ౧౦౯

సీ. కలువలకొంగ జక్కవలకోర్కులవంట
నిండుచీకట్లకు గుండెబెదరు
చాయలపుట్టి ప్రాఁజనువుల నెలదుంట
బొంటి… చ్చులపాలి వెంటిగుడియ
మహిమలకుకొన్న నెమములు నిల్వఁగ నీడ
యిరునాల్గు మేనుల పెనుబ కోడ[1]లు
తమ్ములచట్టము ధర్మముకోర్కులకు నల్ల
త్రిమ్మరికత్తెల రొమ్ము మోరియ
దెలివిసిరియిల్లు...తోనఁ దెరలు వెజ్జ
తపసులకుఁ బ్రోపు చుక్కలదాడికాఁడు
చలివెలుఁగుసూపు మిన్నుల వెలుఁగు వేల్పు
పొడుపు గుబ్బలిఁ జెన్నుగాఁ బొడచె నపుడు. ౧౧౦

క. హారునకు న శేషజగదీ
శ్వరునకుఁ బొడ సూప నదియె సమయం బంచున్
ద్వారఁ జనుదెంచెనో యనఁగాఁ
గర మొప్పెను మింట నహిమకరుఁ డట్టియెడన్. ౧౧౧

సీ. తొలి దొలి యించుక మొలచి యాఁకలతోఁ
బరిపాటి మోసులు పాటిపాటి

1. దూడలు.

తెలియుచుగా సంతటఁ దలకొని యేపునఁ
జాజుకట్టుచు గొనసాగి సాగి
నివ్వటిల్లుచు నున్న మవ్వంపుకలిమిచే
కావ్యంబు నామది బ్రబ్బిబ్రబ్బి
నల్లకావుల నల్లిబిల్లిగాఁ బ్రాఁకుచు
నొక్కయుమ్మడి బెగడొత్తియొత్తి
గీ. వినుతవిశ్వజనులకన్నులవిందువ
యగుచుఁ గ్రొత్తగాఁగ నలమి యలమి
యంత లతయుఁ బోలె నంతయు రుచిమీఱ
కరము మీఱి చాయ కాయఁదొడఁగె. ౧౧౨
క. అంతట మున్న మహేశ్వరుఁ
డంతఃపురి వెడలి యుచిత మగుకరణీయం
బంతయును జరిపి బాహ్యస
భాంతరసింహాసనమున నాసీనుండై. ౧౧౩
క. తత్సమయాగతసకలదివి
షత్సంయమినాథు లాత్మసందర్శనమా
త్రోత్సవమగ్నులుగాఁ గడు
వాత్సల్యంబున నొసర్చె వారలకోర్కుల్. ౧౧౪
వ. ఇట్లు కొలువుండి యనంతరసమయంబునఁ గ్రమ్మఱ యంతఃపురంబున
కరిగి సర్వమంగళతోడివినోదగోష్ఠిం దగిలి యభినవసురభిగంధధురం
ధరచలదలసపవనంబు లగుమృదుపవనంబులలోపలను వినిద్రకాచంద్రవ
ణబాలావాలనిర్మలజలపూరంబు లగువిహారకాననంబులకెలనను స
ముత్కంఠనీలకంఠయువతీసారకేకారవసుందరంబు లగు కృతకాచల
కందరంబులయందును, అతిస్వచ్ఛతరచ్ఛవిపుష్పగుచ్ఛనిష్యందమక
రందరసాస్వాదనవినోదచంచరితమిథునమాధురఝుణఝుణాలంకారంబు
లగుకేళిలతాగారంబులయందును, మఱియును శీతారామవిశ్రామస్థ

కారంబు లగుతత్తత్ప్రదేశంబుల నెఱుఁగుచోట్ల నిలిచి, చారుముఖ
యుం డాను విచ్ఛావిహారంబులం జరించుచుఁ గ్రీడించు నానమయం
బున, ౨౧౫

శా. వీచెం బూర్వదిశాగతశ్వసన మున్వీతెంచ ఛేకధ్వనుల్
ప్రాచెం గందళకేతకీవటలము ల్వ్యాపిల్లె దూర్వాలతల్
మోచెం గర్భముతుం బలాకలు ముదంబుం దాల్చె మాతంగముల్
వేచెం బాంథులఁ బుష్పధన్వుఁడు గళావిష్కారసారంబుగన్. ౨౧౬

సీ. ఆకసంబున మహిశాటవీస్థలమునఁ
దనరుతమాలపాదపము లనఁగ
నంబుజంబునఁ బంకజాకరాంతరమునఁ
బ్రబలుమేచకతమోవలము లనఁగ
నంతరిక్షంబున నచలదేశంబున
మలయు మదాంధసామజ మనంగఁ
బ్రతతమార్గంబున నుదధిమార్గంబునఁ
దిరుగునుద్దండ మకరము లనఁగ

గీ. విరులు గొనుచు దిక్కులెల్ల దక్కువబడ
దమరవం బనంగ దట్ట మగుచు
చేతి కందినట్టు చెన్నువింతగఁ దోఁచ
నంబుగర్భమాతనాంబువములు. ౨౧౭

శా. జంబూవృక్షము లెల్ల నింద్రమణిభాస్వచ్ఛాయలం బర్వ భా
వంబుం దాల్చినయట్టివండ్లు కడుఁజెల్వం బందె నాకాశమా
ర్గం బుండం దమ కిమ్ము (లేక) జలగర్భస్ఫారతం గల్గు మే
ఘంబుల్ భూమికి వచ్చి నిల్చినోగా నాఁగాదృశ్యసర్వంబులై. ౨౧౮

ఉ. ఘనతరషడ్జవాదనపికస్వరకేకలమొ ద్రి [illegible]
ఘనములు [illegible] శ్రుతిసర్వవిశేషము [illegible]

ఘనగతు లుల్లసిల్ల హరుహర్మ్యతటీధిరరంగభూములం
దొనరె ప్రసన్నదోర్ధతమయూరకిశోరకతాండవార్భటుల్. ౧౧౯

క. ఘనసమయ మనెడుహాలియ
డ్కొన నంతయుఁ జిత్రరుచులఁ గొమరొందెడు న
ద్యోన తనవపుష్పదామక
మనుక్రియఁ గనుపట్టె సురశరాసన మంతన్. ౧౨౦

మ. తనరారంగ మథూప్లతావ మురుహం దానందు ¹వర్షాగమం
బున సంహారనిరాళి యిచ్చి వలికి న్యాభాను పాలంగఁ జ
ల్లిన నీరాజనదీపసంతతులపోల్కి ²న్నింద్రగోపంబుచా
లనుపట్టుం దరుణప్రవాళకలాకారాభకారంబులై. ౧౨౧

గీ. రాజహంసగతులరాజ మానసమున
వెడలఁ దక్కి దివిని వెలయదయ్యె
రాజహంసగతులరాజమానసమున
వెడలఁ దక్కి దివిని వెలయదయ్యె. ౧౨౨

క. మెఱుఁగుంబడఁతుల నటనట
రొఱపులు ఘటియించినట్లు దురుమంజులతు
శ్నపుగఁ జెలంగుచాప్పన
నఱుతులు విలసిల్లె ఘనఘనమోల్లాసములై. ౧౨3

క. తొలఁకులతోడన జేగుర
లొలుకఁగ వడగండ్లు దొరఁగి రొప్పుడు వర్షా
లలనమెడ హారముక్తా
ఫలములు మెడ యూడి నేలఁ బర్వినకరణిన్. ౧౨౪

వ. ఇట్లు క్రమంబుగ వెలసిన ఘనాఘనకాలంబున నానంత్రరత్న
లన్. ౧౨౫

¹ [illegible] ² [illegible]

మ. [1]………………గంధూషితస్వచ్ఛవా
శ్చటరించుం దగఁ బుష్కరంబున యదృచ్ఛాపల్లికల్లవో
త్కటదానంబు లొనర్చుఁ దుండమున నాతంతిప్రజస్వామి త
త్కటకక్షోణులయందు నాత్మపతికిం గౌతూహలాహ్లాదుఁడై ౧౧౬

క. తార్చ్యముఖస్థలములను న
ల్లార్చును నిజకరము దృఢతరాసక్తముగాఁ
జార్చును దన్మదగంధముఁ
గూర్చు ప్రముదు లంతకంతఁ గులపతి యీఁదన్. ౧౧౭

ఉ. సారసచంచరీకబకచక్రకహంసకులావతంసకా
సారసమీరభూములఁ బొసంగ రమించు నవీనగంధమం
దారసమూహగుచ్ఛసుమనఃపూర్ణమదఃపహారి మం
దారసమీరము ల్వొలయ నాప్రియుఁ గూడె మనోజలీలన్. ౧౧౮

వ. మఱియుం జెక్కుటెలుంగులం గలుగువిహారణంబులం దగిలి మెలంగు
నమ్మిథునంబులం జూచి శంకరుండ పతివదనంబు సస్పృహంబుగా
నిరీక్షించుసమయంబున. ౧౧౯

మ. పతి గాంచెం బ్రతిశుద్ధవర్ణకనకచ్ఛాయాచ్ఛటాభాసురో
ద్గతపాళాంచలకమోదకాళయసహస్రశ్రీసముల్లాసు ను
న్నతదంతాగ్రశోభమానఘనశుండాలక్షణీయు న్మనో
ద్వృతకాయుం జగదేకరక్షణమహాత్మ్యాంబు హేరంబునిన్. ౧౨౦

శా. ప్రాచీమాత్యదిశప్రసన్నతరశోభ న్గాంచె నవ్యార్చుల
న్పొచిష్కేశుఁడు ప్రజ్వలించ కృపదత్వం దుద్యతాహ్లాదనా
వైచిత్రిం బ్రసరించె నంతయు శివశ్వాన్మండలం బుల్లస
ద్రోచిర్లక్ష్మి వహించె నీశ్వరుఁకిఁ బుత్రుం దల్లి జన్మించినన్. ౧౨౧

వ. తదనంతరంబ వార లక్కడం గదలి రజతగిరికి నిజయుంచేరి; రట్టొమొక,

1. ఈపద్యము మొదటిపాదము ప్రాఁతప్రతిలో గానరాదు. మఱియునిక్కడ

గీ. అకరీంద్రవదనుఁ డతిరమ్య బాల్యవి
హారలోలహృదయుఁ డగుచు నపుడు
శంకరునకు దక్షసంభవకును బాల
నింపు సొంపు నావహింపఁ జేసె. ౧౩౩

చ. పతి దను నంకపీఠికఁ బొసంగఁగఁ జేర్చి ముద్దులాడుచో
నతిమహితాద్భుతంబు లగునాయుమచన్నుల కామకుంభముల్
ప్రతియిడి వీని వాని గురుభావము చెప్పు మటంచు ముగ్ధతా
న్వితి నడుగు న్మహేశ్వరుఁడీను లకు న్మద మావహిల్లఁగన్. ౧౩౪

వ. జనకుండు తన్ను నూరుతలసంగతుఁ జేసి యథోచితోపలా
లనముల నింపుసేయఁగఁ జెలంగుచుఁ దత్పదపద్మశేఖరలో
చననికరంబు చూచి జలజాతసరోవర మంచు దొండ వా
యున జరిగించుఁ దల్లిహృదయంబునకుం బ్రియముల్ జనింపఁగన్.

వ. మఱియు ననేకవిధంబులం దనరునీదృశచరితంబులు దిలకింప నింపా
రుకుమారుం జూచి, విశ్వనాయకుం డతఁడు జగద్రక్షణసౌభాగ్యభాగ్య
లక్షణంబులకుఁ దగినట్టుగా నొక్కపుణ్యదివసంబున హరివిరించిపూ
ర్వసురసర్వజయనాదంబులును, దక్షక్రతుముఖ్యసంయమిస్వస్తివాద
నాదంబులును, తుంబురునారదప్రముఖమంగళగానంబులును, రం
భామేనకాద్యప్సరోంగనా లలితాంగహారనంధానంబులు నుల్లసిల్ల
విఘ్నాధిపత్యపట్టభద్రుం గమ్మనుచుఁ బట్టాభిషేకమహోత్సవంబుఁ జేసిన నా
కరీంద్రముఖుండును సమస్తజగంబులకు నుపాసనీయుండగుచు వెలుఁ
గుచును సరసిరుహభవాండంబున దండంబు చిగురొత్త నభిమతవిహా
రపరుం డగుచుండె. ౧౩౫

క. అవిరళగతి గణనాథో
ద్భవ మాసఁగా నిట్లు చెప్పఁబడు భవలీలం
దవిలి పఠించిన వినినను
వివిధసుఖము లొందు విభువితతులు గింగన్ ౧౩౬

వ. అని చెప్పి మఱియు. ౧౩౮

శా. శంపావల్లిమతల్లికాభరుచిభాస్వత్తీక్ష్ణధారామహో
ఝంపాపాతనవిభ్రమభ్రమణశశ్వల్లబ్ధ నానాస్థలీ
సంపాతహృతగర్వసర్వఫలతాసంభిన్నమూర్తిభవ
ల్లంపాపాంగ కళింగవంగశకచోళద్రావిళక్ష్మాధిపా. ౧౩౯

క. కాంతవసంతమహోద్భవ
కాంతివరీయ క్తృకటకకరహాటవనా
క్రాంత నితాంతలసన్నయ
నాంత సితస్మితమనోహరాననకమలా. ౧౪౦

చామరము.

అహార్యధైర్యభూషణా దయారసార్ద్రభాషణా
మహాప్రతాపభాస్కరా రమాహటద్యశస్కరా
మహీసురామనోర్జితా సమస్తదోషవర్జితా
యహీనభోగజృంభితా సమగ్రధర్మగుంభితా. ౧౪౧

గద్య :- శ్రీమదష్టభాషాకవితాప్రవీణ బుధజనస్తుత్య
నిశ్శంక కొమ్మనామాత్య ప్రణీతంబైన
శివలీలావిలాసంబునందు
ప్రథమాశ్వాసము.

ఆంధ్రసాహిత్యపరిషత్తు - ప్రోత్సాహకులు.

శ్రీ శ్రీ మహారాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు
పిఠాపురంమహారాజావారు, పరిషద్యావజ్జీవాధ్యక్షులు.

శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు.

శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావుబహద్దరువారు-ఉయ్యూరు జమీందారువారు.

అధ్యక్షులు

సాహిత్యవిశారద, కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.

కార్యదర్శులు.

కిడాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ., బి. ఎల్.

వింజమూరి వెంకన్నపంతులుగారు, ఎం. ఏ., (సహాయకోశాధ్యక్షులు.)

కార్యనిర్వాహక సభాసభ్యులు

శ్రీ దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుడుగారు, (కోశాధ్యక్షులు)

,, పిళ్లారిశెట్టి రంగబ్రహ్మరావునాయుడుగారు.

,, కోకా శివనాథశాస్త్రిగారు.

,, కొమ్మిరెడ్డి కేశవరామమూర్తినాయుడుగారు, బి. ఏ.

,, చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

,, నిడుదవోలు వేంకటరావుగారు, ఎం. ఏ.

,, ఏలేశ్వరపు వెంకటరమణసుబ్బారావుగారు, బి. ఏ., బి. ఎల్.

,, ప్రతివాదిభయంకరం పార్థసారధిగారు, బి. ఏ., ఎల్. ఎల్. బి.

,, కుందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ.

,, కేశవరపు కామరాజుగారు.

,, వేదుల శ్రీరామచంద్రకీర్తిగారు ఎమ్. ఏ. (ఆనర్సు)

పిఠాపురము మహారాజావారి ధనసహాయముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువులోని రాయల్ సైజు 1000 పుటలుగల ప్రథమ సంపుటమును, 955 పుటలుగల రెండవసంపుటమును, 980 పుటలుగల మూఁడవసంపుటమును, 975 పుటలుగల చతుర్థసంపుటమును, ముద్రితములై విక్రయమునకు సిద్ధముగానున్నవి. ఇందు ప్రథమసంపుటమున అకారము మొదలు, ఔకారము వఱకునుగల యచ్చు లాదియందుఁగల సంస్కృతాంధ్రశబ్దములన్నియుఁ గలవు. రెండవసంపుటమున 'క' మొదలు 'జ' వఱకుఁగల శబ్దములును, తృతీయసంపుటమున 'చ' మొదలు 'త' వఱకుఁగలశబ్దములును, చతుర్థసంపుటమున 'థ' మొదలు 'న' వఱకుఁగల శబ్దములును గలవు. ఇదివఱకున్న నిఘంటువు లన్నిటికంటె నిది సర్వవిధములనుత్తమమయినది ఈపుస్తకము రచియించుటకు ముద్రించుటకు విశేషద్రవ్యము వెట్టినను ధనవంతులే గాక జనసామాన్యమునకుఁ గూడ లభ్యముగా నుండవలయు నను తలంపుతో క్రిందివెలలు నిర్ణయింపఁబడినవి. ప్రథమసంపుటము సాదాప్రతి వెల రు 5 లు, మేలుప్రతి (Art Paper) రు 7 లు, ద్వితీయసంపుటము సాదాప్రతి రు 4 లు మేలుప్రతి రు 5 లు, తృతీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలు ప్రతి రు 5 లు, చతుర్థసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు.

Printed by N. Achutaramiah at the Cocanada Printing Works Cocanada, and Published by K. Raghavacharyulu, Secretary, Telugu Academy, Cocanada.